**రేవంత్ రెడ్డికి సవాల్..**
ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యమే అని హరీశ్ రావు ఆరోపించారు. వారు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు..

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**ఇది మన బెంచ్ మార్క్..**
తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని

సూర్యాపేట | మంగళవారం | 04-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 17 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# గిర్ అడవుల్లో మోదీ లయన్ సఫారీ...

## పలువురు మంత్రులు, అధికారులతో కలిసి మోదీ సఫారీ

- సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా..
- ఆసియా సింహాలకు గిర్ నిలయమన్న ప్రధాని
- ఎన్నో పనులకు సంబంధించిన జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసింది
- ఆసియా సింహాల జనాభా క్రమంగా పెరుగుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ





గుజరాత్ మార్చి4,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లోని గిర్ అడవుల్లో లయన్ సఫారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఆయన సఫారీ చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో ఈ ఉదయం సఫారీకి వెళ్లాను. ఆసియా సింహాలకు గిర్ అటవీ ప్రాంతం నిలయమనే విషయం తెలిసిందే. గిర్ పర్యటన నేను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు చేపట్టిన ఎన్నో పనులకు సంబంధించిన జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసింది.

# కృష్ణా నది జలాల్లో 70శాతం మాకే..

- తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి
- జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- కృష్ణా నది పరిషాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో.
- కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలి
- నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలి
- కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలి
- ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతాయి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ,మార్చి3,(నిజం చెపుతాం) కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరిషాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్ కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు - ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.



# డీకే సీఎం కాకుండా ఎవరూ అడ్డుకోలేరు

- ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని వెల్లడి
- సీఎం పోస్టు ఎవరో బహుమతిగా ఇస్తే తీసుకునేది కాదని, కష్టపడితే వచ్చేది
- డీకేకు సీఎం పోస్టుపై కాంగ్రెస్ సీనియర్ నేత వీరప్ప మొయిలీ


కర్ణాటక,మార్చి4,(నిజం చెపుతాం) కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పార్టీ మారబోతున్నారంటూ ఊహగానాలు ఊపందుకోవడంతో కర్ణాటక రాజకీయం వేడెక్కింది. అయితే, తాను పార్టీకి అత్యంత విధేయుడిననీ, పార్టీ మారబోతున్నట్టు ప్రచారం చేయడం వారి భ్రమ తప్ప మరోటి కాదని చెబుతూ ఆ వార్తలకు డీకే ఫుల్‌స్టాప్ పెట్టారు. అంతలోనే ఇప్పుడు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మెయిలీ కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్‌ను కర్ణాటక ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. డీకేకు సీఎం పదవి కాలపరిమితితో కూడుకున్నద..

# జూబ్లీహిల్స్‌లో ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- గరుడ వాహనంపై విహరించిన స్వామివారు
- కర్పూర హారతులు సమర్పించిన మహిళలు
- భక్తులను విశేషంగా ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

హైదరాబాద్,మార్చి3,(నిజం చెపుతాం) హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిన్న రాత్రి స్వామివారు గరుడ వాహనంపై విహరించి భక్తులను కటాక్షించారు. గరుడ వాహన సేవలో మహిళలు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్క భజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్రా ఎల్లా, అనుమోలు రంగశ్రీ, ఆలయ ఏఈవో రమేశ్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పోలీసులు ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యాన్ని అర్థం చేసుకోవాలి

న్యూఢిల్లీ,మార్చి3,(నిజం చెపుతాం) భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయ్యిందని, పోలీసులు కనీసం ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛనుఅర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది.రెచ్చగొట్టే పాటను షేర్ చేశారనే ఆరోపణలపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్గఢీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ విధంగా స్పందించింది. ఈ కేసు తీర్పును రిజర్వ్ చేసింది.గుజరాత్ జామ్నగర్ లో ఇటీవల జరిగిన ఓ సామూహిక వివాహాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాపీ పాల్గొన్నారు. అనంతరం ఓ పద్యంతో కూడిన వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాలో షేర్ చేయడం వివాదాస్పదమైంది. ఆ పాట ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొంటూ జనవరి 3న ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ తొలుత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ ఆయనకు ఊరట లభించలేదు. దీంతో ప్రతాపగడీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు..

- ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఫిబ్రవరి 22న జరిగిందన్న హరీశ్ రావు
- ఫిబ్రవరి 21న తాను దుబాయ్ వెళ్లానన్న హరీశ్ రావు
- ఎస్ఎల్‌బీసీ పనులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభం కాలేదని నిరూపించాలని సవాల్
- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు



# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యమే

హైదరాబాద్,మార్చి3,(నిజం చెపుతాం) ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు తాను దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.ప్రమాదం జరిగిన రోజు హరీశ్ రావు దుబాయ్‌లో దావత్ చేసుకున్నారని, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి రాజకీయం చేశాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు కదా, మీరేమంటారని టీవీ9 మీడియా ప్రతినిధి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు బదులిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకకు తాను దుబాయ్‌కి ఈ నెల 21న వెళ్లానని, ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఈ నెల 22వ తేదీ ఉదయం జరిగిందని, మధ్యాహ్నానికి ఈ ప్రమాదం వెలుగు చూసిందని గుర్తు చేశారు.సహచర ఎమ్మెల్యే ఇంట్లో వేడుకకు వెళ్లడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్పందించాల్సింది ప్రభుత్వమా? లేక ప్రతిపక్ష ఎమ్మెల్యేనా? అని ఎద్దేవా చేశారు.

# కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- జీఎస్టీ వసూళ్ల తగ్గడంపై కేటీఆర్ విమర్శలు
- గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు ఒక్క శాతం వృద్ధికి పడిపోయాయన్న కేటీఆర్
- చెత్త నిర్ణయాలతో ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందన్న కేటీఆర్

హైదరాబాద్,మార్చి3,(నిజం చెపుతాం) తెలంగాణలో జీఎస్టీ రాబడులు తగ్గడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏడాది క్రితం చెప్పిందే ఈరోజు అక్షరాలా నిజమైందని అన్నారు. గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు అన్నారు.చెత్త నిర్ణయాలతో తెలంగాణ ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని ఆయన అన్నారు.



## బోళ్ల వెంకట్ రెడ్డి తల్లిని పరామర్శించిన దైద రవీందర్



నకిరేకల్ మార్చి 3, ( నిజం చెప్తాం )ఈ రోజు మాజీ %చీవీణజ% ఛైర్మెన్ బోళ్ళ వెంకట్ రెడ్డి మాతృమూర్తి గారు చేతన్ హాస్పిటల్ లో మోకాలి శస్త్ర చికిత్స చేయడంతో వారిని పరామర్శించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సమావేశం


### - నూతన అధ్యక్షులుగా గ్యార కృష్ణ



చౌటుప్పల్,మార్చి3 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గ్రామీణ కళల పరిరక్షణ సేవ సమితి సమావేశం సోమవారం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గ్యార కృష్ణ,ఉపాధ్యక్షులుగా పాశం రామరాజు,ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకొని, ఆమోదించి తీర్మానం చేశారు. మిగతా కార్యవర్గాన్ని 6న తేదీ గురువారం నాడు సాహితీ ప్రియులు మరియు పెద్దల సమక్షంలో ఎన్నుకున్న తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగునని తెలియజేశారు. తెలుగువారి నూతన సంవత్సర ఆరంభమైన ఉగాది పండుగ వేడుకల తీరును కూడా 6వ తేదీనాడు ప్రకటిస్తామని తెలియజేశారు.

## చౌటుప్పల్ లో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

### - ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ
### - డ్రైవర్ కు తీవ్ర గాయాలు



చౌటుప్పల్,మార్చి3 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం శివారులో ఆదివారం అర్ధరాత్రి ఆగి ఉన్న లారీని,మరో లారీ ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామానికి చెందిన చికూరు అనిల్ కుమార్(38)అను అతను వృత్తిరీత్యా లారీ డ్రైవర్ కం ఓనర్ టీఎస్ 05యుఎ 4469 నెంబర్ గల తన లారీలో భద్రాచలం నుండి పేపర్ లోడు నింపుకొని చిట్యాల మీదుగా హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడ వద్ద వంశీ రబ్బర్ కంపెనీ సమీపంలో రాత్రి 11:30 గంటలకి ఎన్ హెచ్65 పై ఆగి ఉన్న టిఎస్ 07యుఇ 3888 నెంబర్ గల లారీని వెనకవైపు నుండి ఢీ కొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కపోగా పోలీసులు మరియు స్థానికులు జేసీబీ సహాయంతో అతన్ని బయటికి తీశారు.డ్రైవర్ కు ఎడమ కాలు రక్త గాయం అయింది.వెంటనే అతనిని సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

## వైభవంగా శ్రీ మడేలేశ్వర సీతారామ కళ్యాణ మహోత్సవం



చందుర్తి మార్చి3(నిజం న్యూస్): సోమవారం రోజున చందుర్తి మండల మరిగడ్డ గ్రామం లో జరిగే శ్రీ మడేలేశ్వర సీతాలమ్మ కళ్యాణ మహోత్సవం కు విచ్చేసిన చందుర్తి మండల రజక సంఘం అధ్యక్షులు సుద్దాల నరసయ్య, ఉపాధ్యక్షులు మారూపక దేవరాజ్, ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, కోశాధికారి కోడగంటి గంగాధర్, అలాగే లింగంపేట గ్రామం రజక సంఘం అధ్యక్షులు మారుపాక వెంకటి, మారుపక దేవరాజు, మారుపాక శంకరయ్య, రాజు ఆర్.ఎం.పి, మల్యాల గ్రామ రజక సంఘం కొడగాంటి గంగాధర్, అనపర్తి వెంకటేష్, కోడగంటి గంగమల్లు విచ్చేసి శ్రీ మడేలేశ్వర సితాలమ్మ దేవతలను దర్శించుకొన్నారు.... మండల సంఘం తరుపున 5016 రూాలు.లింగంపేట్ రజక సంఘం వారు 3016 రూాలు. మల్యాల గ్రామ రజక సంఘం వారు5016రూా లుకట్నకానుకలు సమర్పించుకొని అన్న ప్రసాదం వితరణలో పాల్గొన్నారు.

## ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్లు ఎల్ఆర్ఎస్ రూా,1000/- చెల్లించినచో 25 శాతం రాయితీ

### - చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కే.నరసింహారెడ్డి



చౌటుప్పల్,మార్చి3 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి పత్రిక ప్రకటన ద్వారా 2020 సంవత్సరంలో 1000 రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు.ఈ అవకాశాన్ని2025 మార్చి31వ తేదీ వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా ఆగస్టు2020కి ముందు అనుమతి లేని లేఔట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి,మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి,ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% రాయితీ పొందాగలరని తెలియజేశారు.ఈ అవకాశం31-3-2025 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి మాత్రమే రాయితీ 25 శాతం వర్తిస్తుందని తెలిపారు.కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేలపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండెం రాములుకు మాతృ వియోగం

### - భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



చౌటుప్పల్,మార్చి3 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడెం రాములు తల్లి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ లు రాములు తల్లి గారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,సీనియర్ నాయకులు పాలమాకుల యాదయ్య,తడక వెంకటేశం,సందగళ్ళ సతీష్ గౌడ్,తోర్పునూరి రవి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ,గుండు నరసింహ,పాలమకుల నర్సింగ్,గుండు దేవేందర్, బావండ్లపల్లి రాజు, పబ్బతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారీత్యంగా ప్రవర్తిస్తున్న మహిళా స్వయం సహాయక బృందాల

### - సి ఎ లు, సభ్యులను సమన్వయ పరచడం లో అలసత్వం,ఎక్కువగా దళిత సభ్యులపై అసభ్య ప్రవర్తన

ఇల్లంతకుంట మర్చి 3(నిజం చెపుతాం )ప్రభుత్వాలు మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకుని మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఆర్థిక సమానత్వం సాధించే దిశగా అడుగులు వేయడం కోసం ఈ సంఘాలను ఏర్పచగా ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సి ఎ ల అలసత్వం తో ఈ సంఘాలు విఫలం వైపు ప్రయాణిస్తున్నాయి.సి ఎ లు సంఘ సభ్యులను సమన్వయ పరచడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సి ఎ లు ముఖ్యంగా ఎస్ సి సంఘాల సభ్యుల పట్ల అసభ్య ప్రవర్తన,అమర్యాద ప్రవర్తన చేయడం తో ఎస్ సి సంఘాల సభ్యులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.తక్కువ వడ్డీ, ఎక్కువ లబ్ధి పథకాల్లో ఎస్ సి కమ్యూనిటీ కి చెందిన సభ్యులను ప్రతినిత్యం లేకుండా చేయడంతో పాటు వారిని అసలైన లబ్ధి కి దూరం చేస్తున్నారు.ఇంత వరకు అమలు పరిచిన పథకాల్లో ఎస్ సి కమ్యూనిటీ సభ్యుల లబ్ధి కనీసం 10 శాతం కన్నా తక్కువ ఉండటం గమనార్హం.ఇందుకు కారణం కేవలం సంభందిత సి ఎ లే కారణం.ముఖ్యంగా రేపాక గ్రామానికి సంభందించిన సి ఎ లు ఇద్దరు కూడా ఎస్సీ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.వీరివిరి పై సంభందించిన అధికారులు చర్యలు తీసుకుని నియంత్రించాలని వినతులు వస్తున్నాయి.వీరి చర్యల వలన రెగ్యులర్ గా నడిచే %టాఎ+% లు అసంతృప్తి తో మొండి బకాయిలు గా మిగిలి పోతున్నాయి.దయచేసి వీరిని బర్తరఫ్ అయినా చేయాలి లేదా రేపాక గ్రామానికి మూడవ సి ఏ ను అపాయింట్ చేసి ఎస్సీ ఎస్ హెచ్ జి లను కాపాడాలని సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధితురాలు కొంకటి మమత రేపాక

## మహిళలను మార్కెట్ వస్తువుగా మార్చి వ్యాపారం చేసే అందాల పోటీలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### - ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత




మోటకొండూరు:మార్చి 03 (నిజం చెపుతాం)అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మే 8న హైదరాబాద్ నగరంలో జరిగే అందాల పోటీలను జరగకుండా ఆపేందుకు పోరాడుదామని, మహిళలను మార్కెట్ వస్తువులుగా చూసే కార్పొరేట్ సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని ఆర్.సీత పిలుపునిచ్చారు.మార్చ్ 1వ తేది నుండి 8వ తేది వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాలని గ్రామ గ్రామాన జరపాలని ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మూటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీత హాజరై మాట్లాడుతూ..కార్పొరేట్ శక్తులకు ప్రతీది డబ్బు సంపాదించే వస్తువే అనీ, మహిళలను కూడా వారు ఆ విదంగానే చూస్తున్నారని,దానిలో భాగమే మే 8న హైదరాబాద్ లో జరిగే అందాల పోటీలని,మహిళను అంగడి సరుకుగా చూసే ఈ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని,మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమిస్తేనే తమకు స్వేచ్ఛా సమనత్వాలు దక్కుతాయని,21వ శతాబ్దంలో కూడా అధిక శాతం మహిళలు స్వేచ్ఛ లేకుండా జీవిస్తున్నారని, వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు మహిళలను మరింత అనగదొక్కే విదంగా ప్రవర్తిస్తున్నాయని,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మణిపూర్ లో మహిళల్ని నగ్నంగా ఊరేగిస్తున్న, మహిళ రెజ్లింగ్ క్రీడాకారుల్ని శారీరకంగా వేదించిన బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోకపోవడం, హత్రస్ లో ఒకమ్మాయిని అత్యాచారం చేసి ఆమె కుటుంబాన్ని చంపేసినా నిందితులకు ఎలాంటి శిక్షలు వేయకపోగా గుజరాత్ బిల్కిన్ బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న దోషులను విడుదల చేసి ఘన స్వాగతం పలకడం,బెంగాల్ డాక్టర్ అత్యాచారాన్ని రాజకీయం కోసం వాడుకొని పక్కకు పెట్టడం బీజేపీ ఆర్.ఎస్.ఎస్.మనువాద బావజాలనికి నిదర్శనమని,75 ఏళ్ల స్వతంత్ర భారతంలో స్త్రీలు నిత్యం రాజకీయ, సామాజిక,ఆర్థిక దాడులు అణచివేతకు గురవుతున్నారని అన్నారు. రాష్టంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మహిళలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకుండా మహిళలను మోసంచేస్తుందని,అంతర్జాతీయ మహిళా దినోత్సవాణ్ణి పురస్కరించుకుని క్లార జెట్కిన్,ఝాన్సీ లక్ష్మీభాయ్,చాకలి ఐలమ్మ లాంటి ఎందరో వీర మహిళలు ఇచ్చిన చైతన్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని,అదే విదంగా హైదరాబాద్ లో జరిగే ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిరబోయిన పద్మ,కట్కమోజు లక్ష్మీ, కొరుటూరి సబిత,ఓర్సు లక్ష్మీ,ఎండీ.జరీనా,రేగుల శైలజ,రుద్ర, వెంకటమ్మ,బండి గౌరమ్మ,బడికె మంగ,చొప్పరి మమత,గవ్వల పెంటమ్మ,కొరుటూరి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### - కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం:
### - రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ:
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్:



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి3, (నిజం చెపుతాం)జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి, నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి, నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి, ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్, సిబ్బంది ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ

## - భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 3: భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం నాడు ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం,నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి



తంగళ్ళపల్లి, మార్చి3, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో మొన్నటి రోజు అనారోగ్యంతో మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ తల్లి భాగ్యలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఉంటుందన్నారు, వీరి వెంట మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, పొన్నాల పర్శరములు, జూపల్లి రాజేశ్వర్ రావు, బైరినేని రాము, బైరి రమేష్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్ యాదవ్, బొద్దుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ స్కానింగ్ సెంటర్ల తనిఖీ...

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 3: కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందుగల అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ %జూఎజూఅం% పిసిపిఎన్డి కమిటీ మెంబర్స్ ద్వారా కలెక్టర్ ఆదేశానుసారం నేడు తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఆర్ఆర్ దయాగ్నస్టిక్స్, లక్ష్మి దయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ నందు స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫామ్ ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను నేడు తనిఖీ నిర్వహించడం జరిగినది మిగిలినవి రేపు నిర్వహిస్తామని తెలియజేసినారు. నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి యొక్క డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమములో డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



చందుర్తి మార్చి3(నిజం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, జాతరలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు..


# 16 సంవత్సరాలుగా 16 లక్షలు మొక్కలు నాటిన దైద వెంకన్న

## - స్నేహితులతో కలిసి నూతన దంపతులకు మొక్కలు బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత

దైద వెంకన్న. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి3,( నిజం న్యూస్)నెల్లికుదురు వి బి పంక్షన్ హాల్లో క్లాస్ మెంట్ స్నేహితుడు పిల్లి రాజు, సంధ్య దంపతుల కొడుకు సాయిరాం. సుస్మితల వివాహానికి స్నేహితులందరు కలసి వెళ్ళి. నూతన దంపతులను ఆశీర్వదించి. వారికి మొక్కలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన దైద వెంకన్న.ఈ సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు.హరిత మిత్ర అవార్డు గ్రహీత.మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి గత 16 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ నాటిన మొక్కలకు నీరు పోస్తూ వాటిని సంరక్షిస్తూ ఇప్పటివరకు 16 లక్షల మొక్కలు నాటనాని అన్నారు. భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సీజన్ అందించాలని లక్ష్యంతో పెళ్లి రోజు గాని.పుట్టిన రోజు గాని ఒక ఆనవాయితీగా పెట్టుకొని ఎక్కడికైనా వెళ్లి వారికి మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతనాని అలాగే మన ప్రధాన మంత్రి గారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని వారి పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పముతో ఇప్పటి వరకు 5500 మొక్కలు నాటనాని తెలిపారు.రాబోయే భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మీ బాధ్యతగా ఒక మొక్క నాటాలని కోరుతున్నాను. రోజు రోజుకు పెరిగి పోతుంన్న కలుష్యాన్ని రక్షించు కోవాల్సిన భాధ్యత కూడ మన అందరి పైన ఉన్నదని తెలిపారు. నేను ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని నావంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని నవీన్.నాగన్న. శ్రీనివాస్ గౌడ్.మల్యాల నరసన్న. సట్ల అశోక్.రమేష్.వెంకన్న లు పాల్గొన్నారు.



# తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



తంగళ్లపల్లి, మార్చి 3, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వేములవాడ ఎఎస్పి, సిరిసిల్ల ఇంన్చార్జి ఎస్డిపిఓ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్. ఈ సంధర్భంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను పరిశీలించి, పీఎస్ పరిధిలో నమోదు అయిన కేసులు రికార్డులను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్, రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా, ఇతర కేసుల గురించి వివరాలు తెలుసుకొని వాటి నిర్మూలన సంబంధించిన సూచనలను స్థానిక ఎస్ఐకి, సిబ్బందికి తెలిపినారు అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

# ఏకగ్రీవంగా మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక...

## - అధ్యక్షులు గా మూడు శ్రీకుమార్ - ప్రధాన కారదర్శి గా మొగులుగాని మహేందర్

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 03 నిజం న్యూస్సోమవారం నాడు మరిపెడ మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ లో సమావేశమైన మీడియా సభ్యులు నూతన ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బోడ నాగేందర్,అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగులుగాని మహేందర్, కోశాధికారిగా డాక్టర్.భాష్కర్ల శ్రీనివాస్ రాజు లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్ నాయక్ , గండి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎండీ అఫ్జల్ ఖాన్, అలువాల ఉమేష్, లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి రవి వ్యవహారించారు.ఈ సందర్బంగా అధ్యక్షులు శ్రీ కుమార్ మాట్లాడుతూ మా కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతీ మీడియా మిత్రునుకి ధన్యవాదాలు తెలుపుతున్నాం, అలాగే జర్నలిస్ట్ ల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో,ప్రెస్ క్లబ్ సభ్యులు 25 మంది పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

ఇల్లంతకుంట మర్చి 3(నిజం చెపుతాం )ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఉన్న బి సి వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్లో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లీ పల్లేదవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి శిబిరంలో మొత్తం 41 మంది విద్యార్థులను పరీక్షించి హెచ్ బి టెస్ట్ చేయడం జరిగింది 3 మోడరేట్ ఎనీమియా 5 మైల్డ్ ఎనీమియా విద్యార్థులకి ఉచితముగా ఐరన్ మందుల ఇవ్వడం జరిగింది అలాగే విద్యార్థులు అందరు పరిశుభ్రత పాటించాలి రెగ్యులర్ గా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి సమయానికి ఆహారం తీసుకోవాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ జీవన జ్యోతి, పల్లె దావాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్, ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశం

## - మాట్లాడుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 3(నిజం న్యూస్ ) నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ అధ్యక్షతన హన్మకొండ జిల్లా నయీంనగర్ లోని మోషన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారాం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మానవ సమాజంలో మానవ హక్కులకు సంబంధించిన వివరాలతో పాటు చట్టాల పట్ల అవగాహన ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియా వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని కానీ రాష్ట్రంలో పోలీసు శాఖ అధికారులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీసు శాఖ అధికారులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ముఠాలను అరికట్టేందుకు కృషి చేస్తున్న పోలీసు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి, పర్యావరణానికి, మానవహక్కులకు ఎలాంటి నష్టం జరిగిన మా ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) సంస్థ సభ్యులు అండగా నిలిచి ఎక్కడ అన్యాయం అక్కడికి వెళ్లి అవసరం ఉన్న చోట ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానవహక్కుల కమిషన్ చైర్మన్ లను, లోకాయుక్త చైర్మన్లను నియమించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పరకాల సమ్మయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాటూరి రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు భేతి విశ్వబంధు, ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శులు గాదెగోని బిక్షపతి గౌడ్, కొడకండ్ల శ్యామ్, వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శి బండి విజయ, జిల్లా ఈసీ మెంబర్ కాసుల లక్ష్మణాచారి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నూనె రంజిత్, మారపాక రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు

# దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న రేవంత్ రెడ్డి

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు తాను దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.ప్రమాదం జరిగిన రోజు హరీశ్ రావు దుబాయ్‌లో దావత్ చేసుకున్నారని, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి రాజకీయం చేశాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు కదా, మీరేమంటారని టీవీ9 మీడియా ప్రతినిధి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు బదులిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకకు తాను దుబాయ్‌కి ఈ నెల 21న వెళ్లానని, ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఈ నెల 22వ తేదీ ఉదయం జరిగిందని, మధ్యాహ్నానికి ఈ ప్రమాదం వెలుగు చూసిందని గుర్తు చేశారు.

# అప్పే నాగార్జున చర్మ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్ ప్రతినిధి మార్చి 3 నిజం చెప్పుతా%శీ% సంగెం మండలం సంగెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తెలంగాణ మళ్లీ దశ ఉద్యమ కారుడు తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన పూజారి అప్పే నాగార్జున చర్మ ఆరోగ్యం పరిస్థితి బాగా లేనందువలన హన్మకొండలోని శ్రీ లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంలో అప్పే నాగార్జున చర్మ ను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాస్పిటల్ లో సందర్శించి నాగార్జున చర్మ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ జాకీర్ అలీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్లకు బంగారు అభరణాలు బహుకరించిన ఎన్ఆర్ఐ దంపతులు



జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం మార్చి 3: భూపాలపల్లి జిల్లాలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పా చౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఏఐకేఎంఎస్ మూడవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి




మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, మార్చి3,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ జిట్టబోయిన రామచంద్రు అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ జీవన్, జిల్లా నాయకులు గొగేల రాంబాబు, భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వారు మార్చి 21, 22, 23 తేదీల్లో మహారాష్ట్రలోని రాందేడ్ జిల్లాలో జరిగే అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏ ఐ కె ఎం ఎస్) మూడవ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఈ మహాసభ ఉద్యమ శక్తిని పెంచేందుకు, ప్రజలకు మద్దతుగా నిలిచేందుకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.రైతుల సమస్యలు – ఉద్యమం తప్పనిసరి!కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతికి అప్పగించే విధానాలను వ్యతిరేకించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు స్పష్టంగా చెప్పారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రైతు చట్టాలను రద్దు చేయాలన్న డిమాండ్ ఇంకా పూర్తి స్థాయిలో నెరవేరలేదని, కేవలం ప్రభుత్వ హామీలతో రైతాంగం మోసపోవద్దని వారు హెచ్చరించారు.

# పులే, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటం

## - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, దుడ్డెల రామ్మూర్తి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 3,( నిజం న్యూస్)పులే,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కేవిపిఎస్ సంఘం పోరాడుతుందని కేవీపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తిఅన్నారు. రెండు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లాలోని అరుంధతి భవనంలో జరుగుతున్న రాష్ట కమిటీ సమావేశాలకు హాజరై సోమవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో రాజ్యాన్ని మార్చాలనే కుట్ర జరుగుతోందని ఆ కుట్రను పులే,అంబేద్కర్ వాదులు ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఒక వైపు అంబేద్కర్ ను మొక్కుతూ మరో వైపు ఆయన ఆశయాలను నిరుగరుస్తున్నారని అన్నారు. దళితులు మేదావులు అంబేద్కర్ వాదులు ఐక్యంగా ఉండి పోరాడాలని ఆయన అన్నారు.

# పోసానిపై మరో కేసు నమోదు...

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఏపీలో మరో కేసు నమోదైంది. ఈసారి చిత్తూరు జిల్లా పుత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోసానిపై ఏపీలో ఇప్పటికే 11 వరకు కేసులు ఉన్నాయి. ఓబులవారిపల్లె పీఎస్ లో నమోదైన కేసులో రాయచోటి పోలీసులు ఇటీవలే అరెస్ట్ చేశారు. ఈ విచారణ కొనసాగుతుండగానే, పీటీ వారెంట్ పై నరసరావుపేట పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకుని నేడు కోర్టులో ప్రవేశపెట్టారు. చంద్రబాబు, పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో కోర్టు పోసానికి 10 రోజుల రిమాండ్ విధించింది. దాంతో అతడిని గుంటూరు జైలుకు తరలించారు.ఈ క్రమంలో పుత్తూరులో కొత్త కేసు నమోదైంది. అటు, పోసానిని అరెస్ట్ చేసేందుకు ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు సిద్ధంగా ఉన్నారు.

# ఆప్కాస్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి






## - పర్మనెంట్ ఉద్యోగుల బకాయి సరెండర్ లీవ్స్ బిల్లు,డీఏలు తక్షణమే చెల్లించాలి

కాకినాడ,మార్చి 3(నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మార్చి 3న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది. ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కిర్ల కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కిర్లకృష్ణారావు మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాసును రద్దు చేస్తామని, ప్రైవేటు బడావ్యక్తులకు, వారి ఏజెన్సీలకు పనులు అప్పగిస్తామని మంత్రి వర్గ సభ్యులు పత్రికలలో ప్రకటించడంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో దసలి వారి పోరాటాలకు పిలుపునిచ్చిందని ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నామని, ఆప్కాసును రద్దు చేస్తే మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లింపు, పనులు అప్పగింత మున్సిపల్ శాఖకే బాధ్యతలు అప్పగించాలని, బడా వ్యక్తులకు వారు ఏజెన్సీలకు అప్పగించద్దని, ఆప్కాస్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, గత మూడు సంవత్సరాలుగా పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కౌస్మెంట్, మూడు డిఏలు తక్షణమే చెల్లించాలని, జనాభా ప్రాతిపదికన సిబ్బందిని పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికులు వల్లే ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల వయసు 62 సంవత్సరాల కు పెంచాలని ఆయన అన్నారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ, సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు డబ్బా లు,చీపుర్లు, పారలు, గుణపాలు కొరత తీర్చాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికుల 5 నెలల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, పిఠాపురం శాసనసభ్యులు, మరియు డిప్యూటీ సీఎం గౌరవనీయులు కే. పవన్ కళ్యాణ్ గారి నియోజకవర్గం పురపాలక సంఘంలో టాయిలెట్ మల విసర్జనలు శుభ్రం చేసే కార్మికులకు కేవలం 4000 రూపాయలు మాత్రమే జీతాలు మంజూరు చేస్తున్నారని వారి జీతాలు తక్షణమే పెంచాలని ఆయన అన్నారు. సామర్లకోటలో పీహెచ్ వర్కర్లచే డ్రైవర్లు పనులు చేయిస్తున్నారని తక్షణమే పనులు నిలుపుదల చేయాలని, వారికి ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాలని, డిప్యూటేషన్ పేరుతో కార్మికులను సొంత పనులు చేయిస్తున్నారని వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. మా సమస్యల పరిష్కరించకపోతే మార్చి 11 తేదీన చలో విజయవాడ వెళ్ళుటకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ధర్నా అనంతరం ఏవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేషు, బొబ్బిలి ఈశ్వరరావు, బొబ్బిలి సత్యనారాయణ, ఎల్లారావ్, బొత్స శ్రీను, దోకుమూరు సురేష్, బంగారు అప్పారావు, కన్నా, సురేష్, అర్జున్ రావు, సింగంపల్లి అప్పారావు, తదితరులు కాకినాడ, పిఠాపురం, సామర్లకోట, గొల్లప్రోలు ప్రాంతాల నుండి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చారిత్రక కాకినాడ పురపాలక భవనాన్ని పరిరక్షించాలి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 3 :-159 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన కాకినాడ పురపాలక పూర్వసమావేశ మందిరం నేడు డంపింగ్ యార్డ్ తరహాగా బూత్ బంగ్లా గా మారిపోయిందని పౌర సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. శతాధిక సంవత్సరాల క్రితం ఫ్రెంచ్ డచ్ బ్రిటీష్ వారు పరిపాలించిన హయాంలో ప్రఖ్యాతి రాతి కట్టడంతో పటిష్టంగా నిర్మించిన పురపాలక సమావేశ మందిర భవనం జిల్లా కలెక్టరేట్ నిర్మాణ హయాంలోనే నిర్మించ బడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 19సంవత్స రాల క్రితం రూ. 2కోట్లు వెచ్చించి పురావస్తు భవనాన్ని కాపాడటానికి అప్పటి ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. గత పదేళ్లుగా కార్పోరేషన్ ఉన్నతాధి కారులెవరూ ఇక్కడి సినిమారోడ్ లోని కార్యాలయ భవనాల్లో వుండక పోవడం వలన ఆవరణ యావత్తూ డంపింగ్ యార్డ్ గా మారిందన్నారు. అసాంఘిక శక్తులు రాత్రివేళల్లో ఇక్కడి కార్యాలయం లోపల ఆనంద భారతి గ్రౌండ్ ను అడ్డాగా చేసుకుని మద్యం మాదక ద్రవ్యాలు సేవిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నా రు. అసాంఘిక కృత్యాలు కూడా జరుగుతున్నా యన్నారు. పురాతన భవనం కు చెందిన రాతి కట్టడం చెక్కు చెదర లేదని పై కప్పు చుట్టూ పూర్తి స్తాయిగా శిథిలం అవ్వడం వలన పలు చోట్ల కూలిపోయిందని పూర్తిగా వర్షం కురిసే దుస్థితి వుందన్నారు. ఇలాగే వదిలేస్తే రానున్న భారీ వర్షాలకు పైకప్పు పూర్తిగా నేల మట్టం అవుతుంద న్నారు. ప్రత్యేక అధికారి కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు (కొండబాబు) రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ) ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష సందర్శన చేసి చారిత్రాత్మక పురపాలక మందిర నిర్మాణం పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు వినతిపత్రాలు పంపించడం ద్వారా నగర చరిత్రను సంరక్షిం చాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. 1947 కి ముందు జవహర్ లాల్ నెహ్రూ సరోజినీ నాయుడు దుర్గాబాయి దేస్ ముఖ్ వంటి జాతీయ స్వాతంత్ర్య సమర యోధులు దామోదరం సంజీవయ్య మర్రి చెన్నారెడ్డి ఎన్ టి రామారావు వంటి ప్రసిద్ధ మాజీ ముఖ్యమంత్రులను పౌరసన్మానాలతో సత్కరించు కున్న చారిత్రాత్మక ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ నగర్ పార్కులో సిద్ధమైన సమావేశానికి ముందుగా బులుసు



సాంబమూర్తిగారు ప్రసిద్ధజాతీయ నేతలతో అజెండా సమావేశం నిర్వహణకు పురపాలక సమావేశ హాలులో కొలువైన గొప్పప్రదేశ మని ప్రధాని పి వి నరసింహారావు విదేశాంగ మంత్రిగా ఉన్న హయాంలో ఇక్కడే సత్కారం అందుకున్నారని తెలిపారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో జిల్లా ఎస్పీ...

కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 3 : కాకినాడ జిల్లా సాయుధ దళాల మొబలైజేషన్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను సోమవారం స్థానిక పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ లో నిర్వహించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పీ అత్యాధునిక ఏ కె -47, ఇన్సాస్, ఎస్ ఎల్ ఆర్ , ఎస్ ఎం -5 తదితర లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ 9 ఎం ఎం పిస్టల్ ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.జిల్లాలో సాయుధ దళ అధికారులు, సిబ్బంది చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కర రావు అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, ట్రైనీ డిఎస్పీ జీవన, ఆర్ఐ.ఏఆర్. నరసింహ మూర్తి, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శ్రీ చక్ర ఆయిల్ ఫ్యాక్టరీ నుండి వస్తున్న వ్యర్థాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు- ఫ్యాక్టరీ ఎదుట ధర్నా

తూర్పుగోదావరి జిల్లా మార్చి 3 నిజం చెప్తా న్యూస్ అనపర్తి శ్రీ చక్ర ఆయిల్ ఫ్యాక్టరీ నుండి వస్తున్న వ్యర్థాలతో పంట పొలాలు గ్రామ ప్రజలు కలుషిత వాతావరణం లో జీవించడానికి ఇబ్బందులు పడుతున్నామని తక్షణం ప్రభుత్వం వారు యాజమాన్యంతో మాట్లాడి కలుషితల అన్ని ఊరు మీదకు రాకుండా ప్రజలను కాపాడాలని బిజెపి అనపర్తి మండలఅధ్యక్షుడు కర్రీ బుల్ రెడ్డి ఆదివారం సాయంత్రం అనపర్తి మండలం వీరా రామచంద్రపురం లో శ్రీ చక్ర ఆయిల్ మిల్స్ గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రీ బుల్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ దుమ్మి ధూళి వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలు పంట కాలవలో వదలడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొలుషితమైన నీరు లోకి రైతులు దిగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలచుతున్నాయని ఉన్నారు. ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడినప్పటికీ చూద్దాం చేద్దాం అనే దాటవేత్త ధోరణి కొనసాగిస్తున్నారని వాపోయారు. ఏళ్ల తరబడి సమస్య పరిష్కరించకుండా నిమ్మక నీరెత్తినట్లు




కూడా యాజమాన్యం స్పందించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈవినయ్ రెడ్డి,తమలంపూడి వెంకటరెడ్డి , ముప్పిడి వీరాజు , చంద్ర, బాలు శివ , రాఘవ 100 మంది గ్రామస్థులు పాల్గొన్నారు

## నేత్ర పర్వంగా పుత్ర గణపతి వ్రతం..



మచిలీపట్నం,మార్చి3,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం బుట్టాయి పేటలో వేంచేసియున్న శ్రీ చిట్టి పిళ్ళారయ్య స్వామి వారి దేవస్థానం లో సోమవారం నేత్ర పర్వంగా పుత్రగణపతి వ్రతం జరిగింది. ఉదయం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు జరిగాయి.అనంతరం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ గణపతి అధర్వ శీర్ష ఉపనిషత్ లతో ,దశాంతులతో 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం చేశారు.అనంతరం పుత్రయోగం,పుత్ర సౌఖ్యం కోసం పుత్ర గణపతి హోమం నిర్వహించారు.పుణ్య దంపతులు భక్తితో వ్రతాన్ని ఆచరించి,పూజలు చేశారు.తదుపరి సంతానార్ధులైన దంపతులకు ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం స్వామివారికి ఘనంగా గరికి పూజ జరిగింది.స్వామివారికి చేసిన అలంకరణ భక్తులకు విశేషంగా ఆకట్టుకొంది.రాత్రి కన్నులపండువగా గణపతి స్వామివారి కళ్యాణం చేశారు. స్వామివారినీ నగర పురవీధులలో ఊరేగించారు.భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారికి ఎదురేగి హారతులు పట్టారు.దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంట శాల మురళీ మోహన శర్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# గోదావరి డెల్టా సమస్యలపై అసెంబ్లీ లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా మార్చి 3 నిజం చెప్తా న్యూస్ అనపర్తి కాటన్ బ్యారేజ్ ని పరిరక్షించకపోతే ప్రమాదం పొంచి ఉంది అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తావించారు.గోదావరి డెల్టా సమస్యలపై ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించారు.ఈ సందర్బంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.గోదావరి డెల్టా భారతదేశానికే ధాన్యగారంగా ఉన్న పరిస్దితులలో గత ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం కారణంగా సాగునీరు, మురుగు నీరు విషయాలలో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి చొరవతో టెంపరరీ రిలీఫ్ కోసం నిధులు కేటాయించినట్లు మంత్రి చెప్పడం చాలా ఆనందదాయకంఅన్నారు కానీ ఇపుడు జరుగుతున్న డీసిల్టింగ్ తదితర పనులకు 48 – 49% లెస్ కు కాంట్రాక్టర్లు కోట్ చేసారు. ప్రస్తుతం ఇరిగేషన్ శాఖలో లష్కర్ లు గానీ, సిబ్బంది గానీ కొరత ఉన్న నేపధ్యంలో ఇన్స్ స్పెక్షన్లు సరిగా చేయలేని పరిస్దితులలో లెస్ కి కోట్ చేసిన కాంట్రాక్టర్లు పనులు ఏవిధంగా చేస్తారనేది మనందరికీ తెలిసిన విషయమే.దీనివలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆక్వాకల్చర్ కూడా ఇబ్బంది పడే పరిస్దితి ఉంది. రోడ్లపైకి నీరు చేరి రోడ్లు పాడయ్యే పరిస్దితి ఉంది.ఈ నేపధ్యంలో గోదావరి డెల్టాని ఆధునీకరించవలసిన అవసరం ఉందని గౌరవ మంత్రివర్యులకు సభ ద్వారా తెలియజేసుకుంటున్నానునదులను అనుసంధానం చేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ని నీటి పారుదల రంగంలో ఒక నమూనాగా తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్న నేపధ్యంలో గోదావరి డెల్టాని ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉందా అని సభ ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.గోదావరి డెల్టాలో 4216 కి మీ కెనాల్స్ ఉన్నాయి. 3616 కి మీ డ్రెయిన్స్ ఉన్నాయి. ఇందులో ఒక్క కిలోమీటర్ తూడు తీసిన పరిస్దితి గానీ, డీసిల్టింగ్ చేసిన పరిస్దితి గానీ గత ప్రభుత్వంలో లేదు.గత ప్రభుత్వం లాకుల షట్టర్లకు కనీసం గ్రీజు పెట్టిన పరిస్దితి కూడా లేదు.ఈ పరిస్దితులలో గోదావరి డెల్టాను తప్పనిసరిగా ఆధునీకరించాలి.కాటన్ బ్యారేజ్ ద్వారా నేడు 10.50 లక్షల ఎకరాలు సాగు జరుగుతూ ఉంది. యేటా పదివేల కోట్ల ఆదాయం వస్తున్న నేపధ్యంలో బ్యారేజ్ కి ధవళేశ్వరం నుండి విజ్జేశ్వరం వరకూ ఏడు కిలోమీటర్ల పొడవునా 175 గేట్లు 22 స్లూయిజ్ లు ఉన్నాయి. ఈమొత్తం 197 లో 117 గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయి అనేది సెంట్రల్ వాటర్ కమీషన్ రిపోర్టు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రూ 150 కోట్లతో డ్యామ్



రీహెబిలిటేషన్ %డ% ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం పేరుతో ప్రతిపాదించారని సమాచారం ఉంది ఇది వాస్తవమేనా? వాస్తవం అయినచో ఎప్పటిలోగా ఈపనులు పూర్తి చేస్తారు? బ్యారేజ్ ని పరిరక్షించకపోతే ప్రమాదం పొంచి ఉంది.లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఛాగల్నాడు, వెంకటనగర్, పుష్కర ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసారు. వాటిని పునరుద్దరించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

## ప్రైవేట్ స్కూల్స్ ఫీజు దోపిడీని అరికట్టండి

### - డీఈవో ను కోరిన డివిఎంసి సభ్యుడు గొట్టిముక్కల



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా): తూర్పుగోదావరి జిల్లాలో అన్ని ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు అన్నారు. సోమవారం కోటగుమ్మం వద్ద గల డిఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై క్రూరత్వాన్ని ప్రదర్శిస్తూ, పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని వారిని పరీక్షలు వ్రాయనీయకుండా తోటి విద్యార్థుల ముందు దుర్భాషలాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చర్యల వలన విద్యార్థులు ఒత్తిళ్లకు లోనై వారి మానసిక స్థితి పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల భద్రత పై చేపడుతున్న చర్యల పై స్కూల్స్ నుండి వివరణ తీసుకోవాలని కోరారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించాలన్నారు. స్కూల్స్ లో వసూలు చేస్తున్న ఫీజులు, రికగ్నిషన్ నుంబర్ ను బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. ఆర్టికల్ 21ఏ ప్రకారం విద్యార్థులను కొట్టడం, మానసికంగా హింసించడం, ప్రవేశ పరీక్ష నిర్వహించడం, క్యాపిటషన్ ఫి వసూలు, టీచర్స్ ట్యూషన్ చెప్పడం, రికగ్నిషన్ లేకుండా స్కూల్ నడపడం నిషేధం అని అనంతరావు అన్నారు. కొన్ని పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. దీనిపై డీఈవో స్పందిస్తూ చర్యలు చేపడతామన్నారు. అనంతరం డీఈవోకు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నల్లమిల్లి దయార్థ్ర హృదయం కారణంగా కష్టాల కడలి నుండి గట్టెక్కిన ఓ పేద కుటుంబం

తూర్పుగోదావరి జిల్లా మార్చి 3 నిజం చెప్తా న్యూస్ అనపర్తి తన నియోజకవర్గం కానప్పటికీ ఆ పేద కుటుంబానికి భారీ లబ్ది చేకూర్చిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పెద్దమనిషిగా మధ్యవర్తిత్వం వహించడానికి వెళ్ళినఎ మ్మెల్యే నల్లమిల్లి ఆ పేద కుటుంబం పరిస్దితికి జాలిపడి రూ 10 లక్షల సియం రిలీఫ్ ఫండ్ ఇప్పించి తన గొప్ప మనసు చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే రాజమండ్రి రూరల్ కోలమూరుకి చెందిన ఎస్ .రమణ గర్భిణి అయిన తన భార్యకు సీరియస్ కావడంతో రాజమండ్రిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చేర్పించగా ఆమె ఏడవ నెలలోనే ప్రసవించింది. నెలలు పూర్తవకముందే పుట్టడంతో ఆ బిడ్డకు అత్యవసర వైద్యం చేయించవలసి వచ్చింది. అప్పటికే డాక్టర్లు హోప్స్ తక్కువగా ఉన్నాయని చెప్పినప్పటికీ బిడ్డ మీద ఆశతో సుదీర్ఘ వైద్యానికి సిద్దపడ్డారు ఆ దంపతులు. అయినా బిడ్డను దక్కించుకోలేకపోయారు.ఓ ప్రక్క బిడ్డ బ్రతకకపోయినా ఖరీదైన వైద్యం కావడంతో హాస్పిటల్ బిల్లు రూ 13 లక్షలకు చేరింది. పేదకుటుంబం కావడంతో బిల్లు చెల్లించలేని పరిస్థితి. సమస్య జఠిలంగా మారి వివాదం కావడంతో సన్నిహితుల అభ్యర్ధన మేరకు మధ్యవర్తిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెళ్ళడం జరిగింది. హాస్పిటల్ వారితోను, రమణ కుటుంబ సభ్యులతోను మిగతా పెద్దలతోను చర్చలు జరపడం జరిగింది. రమణ కుటుంబం పరిస్దితి చూసి ఎమ్మెల్యే నల్లమిల్లి హృదయం చలించిపోయింది. ఓప్రక్క పుట్టిన బిడ్డను కోల్పోయి మరో ప్రక్క బిడ్డ వైద్యం కోసం లక్షలు ఖర్చు అయిన పరిస్దితులలో దిక్కుతోచని ఆ దళిత కుటుంబం తమను ఏదొక విధంగా ఆదుకోవాలని అభ్యర్దించడం నల్లమిల్లిని కలచివేసింది.సంప్రదింపులకు వచ్చిన మిగతా పెద్దల దగ్గర నుండి రూ 2 లక్షల విరాళాలు సేకరించిన నల్లమిల్లి ఆదంపతులకు అందజేసారు. హాస్పిటల్ నుండి మెడికల్ బిల్లులు సేకరించి సియం రిలీఫ్ ఫండ్ కి అప్లయ్ చేసారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలసిన నల్లమిల్లి ఈ అంశం గురించి వారితో చర్చించారు.రాష్ట్ర ఆర్దిక పరిస్దితి దారుణంగా ఉన్న పరిస్దితులలో రూ పది లక్షలు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పిన ముఖ్యమంత్రికి ఆ కుటుంబ దీన స్థితి గురించి జరిగిన నష్టం గురించి వివరించారు నల్లమిల్లి. దాంతో మీరు అడిగారు కాబట్టి మీ కోసం శాంక్షను చేయక తప్పడం లేదు రామకృష్ణారెడ్డి " అంటూ ముఖ్యమంత్రి రూ పది లక్షల



సియం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసారు. నల్లమిల్లి చేసిన సహాయానికి ఆనంద భాష్పాలతో నేడు రామవరం వచ్చిన రమణ కుటుంబం నల్లమిల్లి ఇంటికి వచ్చి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఆనాడు మధ్వవర్తిత్వం కోసం వచ్చిన పెద్దలంతా నల్లమిల్లి కృషిని వేనోళ్ళ పొగిడారు. నేడు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి గారి చేతుల మీదుగా రమణ దంపతులకు సహాయం అందించారు.

## ఘనంగా మహిళా దినోత్సవం...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) మార్చి 3:- ర వ ు ణ య్ య్ పే ట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ వై .లక్ష్మి మాట్లాడుతూ ఒకనాడు వంటింటికి పరిమితమైన మహిళ నేడు సకల రంగాల్లోనూ సమున్నత స్థానంలో విశేష కృషి చేస్తుందన్నారు. ఇంటా బయట నేడు మహిళలు విస్తారమైన, విశాలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆధునిక మహిళల అద్భుత ప్రస్తావనానికి అనుగుణంగా మన సమాజ సాంస్కృతిక విలువల నిర్మాణం జరగాలని అన్నారు. సచివాలయ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ బాల్యంలోనే పిల్లలకు స్త్రీ సమర్థతను, శక్తియుక్తులను, తెలివైన నిర్ణయాలు చేయగలరనే విషయాలను తెలియజేయాలన్నారు. వివక్ష తగదని, ఇద్దరూ సమానమే అనే భావన నెలకొన్న నాడు మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో సిడిపిఓ వై .లక్ష్మి, సచివాలయ కార్యదర్శి శిరీష , ప్రానిక్ హీలింగ్ వైద్యురాలు ఎం. వరలక్ష్మి, పోషకాహార నిపుణురాలు మల్లీశ్వరి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్ ,ప్రసాద్ నాయుడు, కృష్ణమోహన్ ,శిరీష, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలు హైవే పై గుర్తు తెలియని మృతదేహం...

కాకినాడ జిల్లా చేబ్రోలు నిజం బ్యూరో( రామరాజు) మార్చి 3 :ఈరోజు మధ్యాహ్నం గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం ఎన్ హెచ్ -216 రహదారి ప్రక్కన గుర్తు తెలియని వ్యక్తి (పురుషుడు) ని హత్య చేసి పడవేసిన స్థలాన్ని పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్, ఐపీఎస్., కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం ఎన్ హెచ్ -216 రహదారి పక్కన ఒక పురుషుని మృతదేహం అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న సమాచారాన్ని తెలుసుకున్న పిఠాపురం సీఐ శ్రీ శ్రీనివాస్. ఈరోజు ఉదయం ఘటనా స్థలానికి చేరుకొన్న పిఠాపురం సీఐ , సదరు పురుషుని హత్య చేసి పడ వేసినట్లు ఉన్నదని కాకినాడ జిల్లా ఎస్పీ కి సమాచారం ఇవ్వగా, జిల్లా ఎస్పీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్., మృతదేహమును ఇంకా గుర్తించవలసి ఉందని, గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉండచ్చని లేదా వేరే ప్రదేశంలో హత్య చేసి ఇక్కడ పడవేసి ఉండవచ్చని, దర్యాప్తులో పూర్తి విషయాలు తెలుస్తాయని తెలిపారు.ఈ కేసులో మృతిని గుర్తించి, నిందితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కేసును చాలెంజ్ గా తీసుకుని దర్యాప్తు



వేగవంతం చేయాలని పిఠాపురం సీఐ కు ఆదేశాలు జారీ చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ .అనుమానాస్పదంగా పడి ఉన్న మృతదేహం పురుషుడు, చేతికి రాగి కడియం ఉందని, వయసు సుమారు 30-40 మధ్య ఉండ వచ్చునని, ఎవరైనా తప్పిపోయిన లేదా కనిపించకపోయిన వ్యక్తుల ఉంటే, తగు సమాచారం



కోసం ఈ క్రింది నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

**పిఠాపురం సీఐ సెల్ నెంబర్: 9440796523,,గొల్లప్రోలు ఎస్ ఐ సెల్ నెంబర్: 9440900758,,పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్:9494933233**

# త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు





- శిఖండి రాజకీయాలు మానుకోవాలి
- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 03 (నిజం చెపుతాం)నెంబర్ 4 అని చెప్పుకున్న వ్యక్తిని నేల కేసి కొట్టిన నియోజకవర్గ ప్రజలు.కడుపులో కత్తెర్లు పెట్టుకున్న నాయకుల తీరు మారాలి.వనపర్తి నియోజకవర్గ చరిత్రలో మాజీ శాసనసభ్యుల పేర్లను చిరస్థాయిగా నిలిపాం.ముఖ్యమంత్రి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.విలేకరుల సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి.వనపర్తి నియోజకవర్గంలో 14 నెలల్లో 1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని...త్వరలోనే మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ఈనెల 2వ తేదీ ఆదివారం రోజున వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య గార్లకు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇందుకు ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వ అనుమతులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో కొందరు నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.వారు నేరుగా ఏం చేయలేక ఇతరులను బలిచేస్తూ తెరచాటుగా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.గతంలో రాష్ట్రంలోనే నెంబర్ 4 అని చెప్పుకునే నాయకులను వనపర్తి నియోజకవర్గ ప్రజలు నేలకేసి కొట్టారని అయినా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు.గతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్భాల్ పలికిన నాయకులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు.ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు.కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్ధ రాజకీయాల కోసం స్వలబ్దికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు.గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువంటి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.కొందరు నాయకులు కడుపులో కత్తెర్లు పెట్టుకుని నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారని అలాంటి రాజకీయాలు సరికావని ఇప్పటికైనా అభివృద్ధి పనుల పై దృష్టి సారించి ముందుకెళ్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన హితువు పలికారు.గొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే ప్రభుత్వ అనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, గంధం శరవంద, రవి యాదవ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటాన్ని డ్రాయింగ్ వేసిన బీటెక్ విద్యార్థి కావేరి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం కేంద్రంలో గోప్లాపురం గ్రామానికి చెందిన నానమోని మన్నెం కూతురు కావేరి బీటెక్ విద్యార్థి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతో సీఎం చిత్రపటాన్ని డ్రాయింగ్ వేసి. తెలంగాణ ప్రణాళిక వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి చేతుల మీదుగా సీఎం రేవంత్ రెడ్డికి అందించి అభిమానం చాటుకుంది. మంత్రివర్యులు. భట్టి విక్రమార్క. జూపల్లి కృష్ణారావు,తూడి మేఘా రెడ్డి కి అభినందనం తెలిపారు. కావేరి తండ్రి వనపర్తి రాజీవ్ చౌరస్తాలో ప్రేమ్ టైలర్స్ షాప్ నందు టైలరింగ్ చేస్తూ తన ఇద్దరి కూతుర్లను బీటెక్ చదివిస్తూ. కావేరి . ప్రియాంక తమకు ఇష్టమైన చిత్రకళపై దృష్టి పెట్టి. ఇలాంటి చిత్రాలు మరి ఎన్నో వేసినందుకు తన తండ్రి సంతోషం వ్యక్తం చేసిండు.

## నీకు దమ్ముంటే బిసి లకు ఎమ్మెల్యే టికెట్టు ఇయాగాలుగుతావా? కొత్తపల్లి కుమార్ బి బిఎస్పీ



నాగర్ కర్నూల్ రిపోర్టర్ 03 (నిజం చెపుతాం)బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ ఈ విదంగా మాట్లాడుతూ,ప్రజలారా నిన్నగాకమొన్న ఎం ఎల్ సి కవిత నాగర్ కర్నూల్ కు రావడం జరిగింది. రావడం మంచిదే బిసి, సదస్సు కోసం రౌండ్ టేబుల్ సదస్సుకోసం వచ్చింది. బిసి లకు ఆమెకు ఏమిటి సంబంధం ఏమి? ఎందుకంటే వాలా నాన్న చంద్రశేఖర్ రావ్ ఒక్కపక్క,తరక రామారావు ఒకపక్క , హరీష్ రావ్ ఒకపక్క అధికారం లేనందున తట్టుకోలేక పోతున్నారు. అమ్మతల్లి, నాగర్ కర్నూల్ రావడం మంచిదే, కాన్ని . నాగర్ కర్నూ ల నీకు చేతానైతే బిసి లకు ఎమ్మెల్యే టికెటు ఇవ్వగలుగుతావా,? ఇచ్చి పేటి నోడు గిచ్చి గిచ్చి పేటి నట్టు ప్రజలను ఎందుకు అయోమయానికి గురి చేస్తున్నారు.బిసి వాదని, తీన్మార్ మల్లన్న బహుజనవదాని అందుకున్నాడు.బిసి వాదాన్ని తెలంగాణాలో డవలప్ మెంట్ కాకుండా బహుజనా వాదం బలపడకుండా,బిసిలను మోసం చేస్తున్నావు. నాగర్ కర్నూల్ కు వచ్చినవ్? నీకు ఎవరు స్వాగతం పలికింద్రు బీసీలు పలికింద్రు మంచిదే. మరి నాగర్ కర్నూల్ లో టికెట్టు ఎవరికీ ఇవ్వగలుగుతావ్,? బైకన్ శ్రీనివాస్ కి ఇస్తావా?, తిమ్మాజిపేట్ పాండు కిస్తావా,? కరం లాల్ కిస్తావా?, బిజినాపల్లి కుర్మయ్య కిస్తావా,? ఎవరికీ ఇస్తావ్ చెప్పండి. ఎందుకు ప్రజలను మీరు మోసం చేస్తున్నారు. సీనియర్ నీకంటే మర్రి జనార్ధన్ రెడ్డి కంటే, తెలంగాణా ఉద్యమాన్ని. ఎత్తుకున్న వాళ్ళు. చాలా మంది ఉన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే! నువ్వు టికెట్టు ఇయ్య గలుగుతావా? బైకన్ శ్రీనివాస్ తెలంగాణ రాకముందు. ఏర్పడకముందు కొన్ని లక్షలు ఖర్చు పెటిండు.టికెట్టు ఇయాగాలుగుతావా? అదే కుర్మాయాకు టికెట్టు ఈయాగాలుగుతావా?. అంటే మళ్ళీ బిసిలను మోసం చేసి, మళ్ళీ మర్రి జనార్ధన్ రెడ్డి కి టికెట్టు ఇచ్చి. మళ్ళీ ప్

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




- శ్రీమతి వి రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 03 (నిజం చెపుతాం)ఫోటోల సదస్సులో మాట్లాడుతున్న వి రజని,కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు,విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను గురించి వివరిస్తున్న వి. రజని.మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు సోమవారం కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రపతి ద్రౌపతి మురుముగారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలి అని సూచించారు సమాజంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలను అయినా ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు అన్ని వర్గాల బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుంది అని తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ బాల కార్మికుల చట్టం మోటారు వెహికల్ చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య డిప్యూటీ లార్డ్స్ జీ ఉత్తరయ్య ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## కాకినాడ ఐడిఎ ఆధ్ర్యర్యంలో"ప్రపంచ వినికిడి" దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య శిబిరం







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 3 :-స్థానిక దేవాలయం వీధి లో ఉన్న విజయ చెవి ముక్కు గొంతు వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ వినికిడి దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన ప్రపంచ వినికిడి దినోత్సవం జరుపుకుంటారని, ఇది వినికిడి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి రిమైండర్‌గా పనిచేస్తుందని,వినికిడి లోపాలను ముందస్తుగా గుర్తించడం, నివారణ మరియు చికిత్స యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం , ఈ రోజు ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈ రోజున నిర్వహించిన వినికిడి పరీక్ష లలో 42 మందికి పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి వినికిడి యంత్రాలు అందచేస్తామని తెలిపారు. ప్రముఖ ముక్కు చెవి గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా సంతోష్ మాట్లాడుతూ" మన దైనందిన జీవితంలో వినికిడి కీలక పాత్ర పోషిస్తుంది, ఒకరితో ఒకరు సంభాషించడానికి, కనెక్ట్ అవ్వడానికి మరియు జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. వినికిడి పరికరాలలో మూడు రకాలు ఉన్నాయని చెవి వెనుక (%దీజు%) : అన్ని వయసుల వారికి వర్తిస్తుందని అని ఇన్-ది-ఇయర్ (%×జు%) : కస్టమ్-ఫిట్ మరియు ఆమోద్యకరమైనదనికంప్లీట్లీ-ఇన్-ది-కెనాల్ (%జ×జ%) : దాదాపు కనిపించదు, తేలికపాటి వినికిడి లోపానికి ఉత్తమమైనదని తెలిపారు.సరైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా, మీరు వినికిడిని కాపాడుకోవచ్చు మరియు దీర్ఘకాలిక నష్టం ప్రమాదాన్ని తగ్గించవచ్చుని,బిగ్గరగ శబ్దలకి బహిర్గతం కాకుండా ఉండటంవినికిడి రక్షణ పరికరాలను ఉపయోగించడంక్రమం తప్పకుండా వినికిడి పరీక్షలు చేయించుకోవడం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా నిరోషా, డా సిరాజ్, డా శ్రీవల్లి ,ప్రజలు పాల్గొన్నారు.

## 1000 కోట్ల నిధులతో హంగామా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- శంకుస్థాపనలు మాత్రం 550 కోట్లకే పరిమితం
- జిల్లా అధ్యక్షులు డి నారాయణ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 03 (నిజం చెపుతాం)నేడు బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 1000 కోట్ల నిధుల పేరుతో హంగామ చేసిన ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం ₹ 550 కోట్లకే పరిమితమయ్యాయని విమర్శిస్తూ పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారు చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డిని విమర్శించడం బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగారని రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర నీదని ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లాల్సిన నీవు కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది శ్రమజీవులుల్ ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని మీరు చేసిన 550 కోట్ల అభివృద్ధి పనులలో కేంద్ర వాటా ఉందని విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని రైతు రుణమాఫీకి పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కొరకు కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని కిషన్ రెడ్డి లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్ రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం హైదరాబాద్ మెట్రో గిరిజన విశ్వవిద్యాలయం రామగుండం ఎరువుల కర్మాగారం పసుపు పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని కిషన్ రెడ్డి పై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# సమాజానికి ఆదర్శంగా నిలవాలి...

### - మాదిగ జాగృతి సంఘం ఆద్వర్యంలో నూతనంగా ఉద్యోగాలు,పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సన్మానాలు



ఆదిలాబాద్ మార్చి 03 ( నిజం చెబుతాం ) : నూతనంగా ఉ ద్యోగాలు సాధించి పదోన్నతులు పొందిన ఉద్యోగులు మరింతగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని మహనీయులు ఆశయాలను కొనసాగించేందుకు బాధ్యతాయుగతంగా వ్యవహరించాలని పలువురు వక్తలు అన్నారు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో మాదిగ జాగృతి సంఘం ఆద్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నూతనంగా ఉద్యోగాలు సాధించిన ఉ ద్యోగులకు, పదోన్నతులు పొందిన ఉద్యోగులకు ఆత్మీయంగా శాలువ కప్పి, జ్ఞాపికలను అందించారు. మహనీయుల చిత్రపటానికి పూలమాలలు సమర్పించి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఉద్యోగాలు సాధించడంలో వారు పడ్డ కష్టనష్టాలను ఇబ్బందులను కొత్తగా ఉద్యోగులు సాధించిన అభ్యర్థులు మనోభావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గట్టయ్య, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్ట్ కుంటాల రమేష్ లు మాట్లాడుతూ ఉ ద్యోగాలు సాధించిన వారు మరింత గా సమాజంలో బాధ్యతగా వ్యవహరించాలని, మన జాతులకు మనమే అండగా నిలవాలని పేర్కొన్నారు.వెనుక బాటుకు గురైన మన జాతిని అన్ని రకాలుగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. మరింతగా మన కోసం మహాత్మా జ్యోతి రావు పూలే,సావిత్రి బాయి పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, సాహు మహారాజ్ లాంటి ఎంతో మంది మహనీయులు త్యాగాలు ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ఆలోచనలు,ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. రానున్న తరాలను అవగాహన కల్పిస్తూ వారీగా మనమంతా మార్గ దర్శకం కావాలని కోరారు. నూతనంగా వివిధ ప్రభుత్వశాఖల్లో ఉద్యోగాలు సాధించిన 20మంది ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమం మాదిగ జాగృతి సంఘం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి రమేష్ మహరాజ్ ధర్మ సమాజ్ పార్టీ స్టేట్ సెక్రటరీ అన్నెల లక్ష్మణ్, పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ నాయకులు శ్రీకర్ అన్నెల ఆదేల్లు రవికాంత్ ఎల్మల నగేష్ బొర్ర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉద్యోగులకు అండగా సీఎం

### - రాష్ట్ర కమిటీ డైరీ ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
### - ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 03 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ 2025 డైరీ నీ ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సంఘం వ్యవ స్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సంక్షేమ కోసం గత 15 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం 2025 సంవత్సర డైరీని వనపర్తి జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘము వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు,రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి గద్వాల సురేష్,వనపర్తి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ యాదవ్,గొర్ల రాము ఎం .టెక్ తదితరులు పాల్గొన్నారు

## రెడ్ల బాలాజీకి ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్ ప్రదానం



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్ మార్చి 03(నిజం చెపుతాం )హైదరాబాద్, రవీంద్ర భారతి: శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వేడుకలో ప్రముఖ కవి, రచయిత, బైంసా పట్టణం ఇలేగాం మోటివేషన్ స్పీకర్ రెడ్ల బాలాజీ కి ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకలో జాతీయ ఉగాది పురస్కారం, జాతీయ విశ్వశాంతి పురస్కారం, బంగారు పతాకం వంటి గౌరవనీయమైన పురస్కారాలతో పాటు, డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ఇంగ్లాండ్ తరపున గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది.ఈ పురస్కారాలను ప్రముఖ కవి, రచయిత డాక్టర్ దూడపాక శ్రీధర్ గారు మరియు ప్రముఖ సినీ దర్శకుడు సముద్ర చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, సాహితీ ప్రియులు రెడ్ల బాలాజీ ని హృదయపూర్వకంగా అభినందించారు.

## మహిళా సంఘాల పటిష్టతకు పాటుపడాలి

### - వీవోఏల సమావేశంలో లో డి ఆర్ డి ఏ జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బిట్ల గంగన్న



తలమడుగు మార్చి 03 (నిజం చెబుతాం) : తలమడుగు మండల కేంద్రం లోని వసుంధర మండల సమాఖ్య భవనం లో ఆయా గ్రామ సంఘాల వీవోఏల తో సెర్ప్ కార్యక్రమల పై సమీక్షా సమావేశము ఏర్పాటు చెయ్యగా జిల్లా డి ఆర్ డి ఏ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బిట్ల గంగన్న హాజరయ్యారు వారు మాట్లాడుతు మహిళా సంఘాల బలోపేతం దిశగా గ్రామ సంఘాల వీవోఏ లు సక్రమంగా పని చెయ్యాలని క్రమం తప్పకుండ చిన్న సంఘాల మరియు గ్రామ సంఘాల సమావేశం తప్పకుండ నిర్వహించాలని ఎప్పటికప్పుడు తీసుకున్న లోన్ ను వాయిదాల ప్రకారం చెల్లించేలా చూడాలి అదే సమయం లో పొదుపు చేయించలి బ్యాంకు లోన్ స్త్రీ నిధి లోన్ మరియు ఇతర లోన్ పెండింగ్ లేకుండా సక్రమంగా చెల్లించేలా వీవోఏ చూడాలని లోన్ అవసరం అయినా సంఘాలకు కొత్త లోన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని తెలిపారు తీసుకున్న లోన్ ను చెల్లించని వారికీ కఠిన చర్యలు తీసుకునేలా మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చలు జరుపలని వీవోఏ లకు గల వార్షిక రుణ ప్రకీయ అనుగుణంగా లోన్స్ లను చిన్న సంఘాలకు అందించాలని మహిలలు వ్యాపార రంగం లో ముందుకు వెళ్లే విధంగా వారిని ప్రోత్సాహించడం జరుగుతుంది అని తెలిపారు అలాగే సెర్ప్ లోని వివిధ స్కీం ల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల ఏపీఎం శేఖర్ స్త్రీ నిధి ఆర్ఎం పూర్ణ చందర్ సీసీ లు రమేష్ ఆనంద్రెడ్డి బాపూరావ్ స్వామి భీంరావ్ ఆశమ్మ వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆడబిడ్డలు అన్నింటా సమర్థులే



శేరిలింగంపల్లి, మార్చ్ 03 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి మసీద్ బండ సీనియర్ నాయకుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అదానీ- అంబానీలే కాదు.తెలంగాణ ఆడబిడ్డలు సైతం విద్యుత్ ప్రాజెక్టులు నిర్వహించగల సమర్థులు అని చాటి చెప్పేలా మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. మహిళలతో పాటు రైతులు, యువతకు కూడా మా ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నది.

## "అరెస్ట్" మూవీ చిత్రీకరణ ప్రారంభం




నిర్మల్ డివిజన్ ప్రతినిధి3,(నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏడి ఫిలిం మరియు స్కంద ఫిలిం గేర్స్ లో ప్రొడక్షన్ నెంబర్ వన్ లో కమల్ శెట్టి దర్శకత్వంలో అరెస్ట్ సినిమా కి రౌడీ సింగర్ గోపి, రవితేజ హీరోలుగా నటిస్తున్నారు. గంపల శ్రీకాంత్, ధమ్మగౌని బాబుగౌడ్, కండెల సురేష్ నటిస్తున్న సినిమా సోమవారం రోజున నందిగుండం దుర్గామాత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సినిమాకి లక్ష్మణ చందా మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కంకల అశోక్ రెడ్డి కెమెరామెన్ గా చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ మొత్తం అంతా నిర్మల్ జిల్లాలో లోకల్ ఆర్టిస్టులతో చిత్రీకరించడానికి మంచి లొకేషన్స్ అందుబాటులో ఉ న్నాయి. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కళాకారులు మొత్తం పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ముజ్గి వాసికి చేయూతనిచ్చిన ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 03(నిజం చెపుతాం ) నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన జి. రాజశేఖర్ గౌడ్ %ం/శీ% భోజగౌడు అనార్యోంతో బాధపడుతున్నందున నిమ్స్ ఆసుపత్రితో (లామినెక్టమీ ) ఆపరేషన్ కోసం రూ,, 2,00000/-( రెండు లక్షలు ) ఎల్ ఓ సి అందించిన మన నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . దానికి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## పదవతరగతిలో మంచి మార్కులు సాధించాలి



హుజూర్ నగర్ మార్చి 2 నిజం చెపుతాం న్యూస్మేరెడ్డి దామోదర్ రెడ్డపదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని ఎమ్ డీ అర్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్ డీ అర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులు కష్టంతో కాకుండా ఇష్టంతో, బాధతో కాకుండా బాధ్యత తో చదువుకొని భవిష్యత్ లో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలభోలు భూపాల్ రెడ్డి, ఎఒ పింగళి నర్సిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవు

### - జిల్లా ప్రత్యేక అధికారి శంకర్



తుంగతుర్తి మార్చి 3 నిజం చెపుతాంగురుకులంలో సమయపాలన పాటించని టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిపై చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా ప్రత్యేక అధికారి శంకర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాలను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఉదయం ఎనిమిది గంటల 15 నిమిషాలకు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మొత్తం 36 మంది సిబ్బంది పనిచేస్తుండగా కేవలం 5 హాజరైనట్లు మిగతావారు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ కి ఫోన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే నన్ను గురుకులాను సందర్శించి పూర్తి రిపోర్టును తెలియపరచవలసిందిగా కోరగా, పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు తెలుపుతూ మొత్తం గురుకుల పాఠశాల కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది 36 మంది ఉన్నారు. వీరిలో ఐదుగురు సెలవుల్లో ఉ ండగా, రాత్రి డ్యూటీలో ఉన్న ఇరువురు లేటుగా వచ్చారు. మిగతావారు సుమారు 18 మంది సమయపాలన పాటించకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. వారిలో అపర్ణ , నీలా రాణి భవాని న ,అమరావతి ,జీవిత భవాని, నాగరాణి, స్వప్న రాణి, విజిత, అమృత, సరిత ,స్వరూప నాగమణి , సలీం, వేణుగోపాల్ సహా జిల్లా, రాష్ట్ర సొసైటీ అధికారులకు నివేదిక పంపనట్లు తెలిపారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు

## జాతీయ స్థాయి లో విశ్వశాంతి ఉగాది పురస్కారం 2025

### - విశ్వశాంతి పురస్కారంతో బంగారు పతకం, చేతికి స్వర్ణ కంకణం, బుద్ధుని విగ్రహం, మెమొంటో ప్రశంసా పత్రం శాలువాతో ఘనంగా సన్మానం

కోదాడ చిలుకూరు రూరల్ న్యూస్, ఫిబ్రవరి 03( నిజం చెపుతా%శీ% ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం( కాల్వొడ్డు) ప్రధాన అర్చకులు శ్రీ చింతా పట్నం రజినీకాంత్ ఆచార్య చిలుకూరు, వారికి ది.02-03-2025, ఆదివారం సాయంత్రం హైదరాబాద్ కేంద్రంగా ఉన్న రవీంద్రభారతిలోశ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వ్యవస్థాపకులు అధ్యక్షులు, శ్రీ డాక్టర్ దూడపాక శ్రీధర్ , ప్రముఖ కవి, రచయిత,, చిత్రకారుడు, లఘు చిత్రం దర్శకుడు, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన , జాతీయ స్థాయి ఉగాది పురస్కారం 2025, సంవత్సరానికి గాను, విశ్వశాంతి పురస్కారం తో బంగారు పతకం, చేతికి స్వర్ణ కంకణం, బుద్ధుడు విగ్రహం మెమెంటో, ప్రశంసా పత్రం శాలువా తో ఘనంగా సన్మానం చేసారు. సాహిత్యం ,కళలు, ఆధ్యాత్మిక సేవలు, జ్యోతిష్య శాస్త్ర, అర్చకులు గా ఎన్నో సేవలు చేస్తూ , విశ్వశాంతి కోసం భగవంతుడు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక, సాహిత్యం, కళలు, అర్చక, పురోహితులు గా, తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, ఎంతో మంది భక్తులు కు శ్రీరామ నామం తో, శ్రీ రామ సేవయే, రామ భక్త హనుమాన్ సేవ గా ఉండాలని దీవిస్తూ, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దివ్య అనుగ్రహం తో అటు రచనా రంగంలో, సాహిత్య, కళారంగం ద్వారా, మరియు ఆధ్యాత్మిక ప్రవచనాలు తో ఎంతో మంది కి భగవంతుడు ని ఆశీస్సులు అందజేస్తూ, నిత్యం ధూప దీప నైవేద్యాలు తో నిత్యం స్వామివారికి కైంకర్యం లు సమర్పిస్తూ, శ్రీ రామ సేవలో తరిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక శక్తితో ఊరట కలిగిస్తూ, ఎనలేని సేవలు అందజేస్తున్న సందర్భంగా వీరికి ఆ సంస్థ అధ్యక్షులు ,ప్రతినిధులు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారి సమక్షంలో సాహిత్యం, ఆధ్యాత్మిక సేవలు, అర్చక, జ్యోతిష్య పురోహితులు గా గుర్తించి రవీంద్రభారతి వేదికపై ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వ్యవస్థాపకులు, శ్రీ దూడపాక శ్రీధర్, ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగు సినిమా డైరెక్టర్, శ్రీ వి. సముద్ర , శ్రీ ఠాగూర్. సురేష్ బుల్లి తెర సినీ నటుడు, డాక్టర్ శ్రీ వైరాగ్యం. ప్రభాకర్, శతాధిక పుస్తకాలు రచయిత, కవి, విమర్శకుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు రజనీ కాంత్ ఆచార్య శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వారికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాభినందనలు తెలియజేస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిప్యూటీ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డికి వినతి పత్రం అందజేసిన మరబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, మార్చ్ 03 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపి చెరువు పరిసర ప్రాంతాలు గుర్రపు డెక్కతో వ్యర్థ పదార్థాలతో అక్కడి ప్రజలు దోమలతో ఇబ్బందులు పడ్తున్నారు.. అదేవిధంగా చెరువు ప్రాంతాల్లో స్టేట్ లైట్ సీసీ కెమెరాలు లేనందున అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. మసీదు బండ కుడికుంట చెరువులో గుర్రపు డెక్కతో చెత్త చెదారాలతో నిండిపోయింది అదేవిధంగా బతుకమ్మ పండుగ సందర్భంగా సరైన వసతులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు బతుకమ్మ చెరువు నిర్మించాల్సిందిగా మా మనవి. లింగంపల్లి చాకలి వారి చెరువు ప్రాంతాల్లో కూడా అదే సమస్య గుర్రపు డెక్క కుప్పలు పెరిగి దోమలతో ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ ప్రాంత ప్రజలు వ్యర్థాలను వెంటనే తొలగించాలని వాకింగ్ ట్రాక్ ఫర్ స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాల్సిందిగా మనవి..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు.. కే ఎన్ రాములు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, నవీన్ గౌడ్, స్వామినాథ్, శ్రీకాంత్ యాదవ్, సురేష్, బుయ్యా మల్లేష్ గౌడ్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, శివాజీ, ఎం సాయి యాదవ్, మహేష్ పాలుగోన్నారు.

# సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ, గ్రామకంఠ భూముల అక్రమణ

**- ఇదెక్కడి న్యాయమంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకున్న సోలిపూర్ గ్రామస్తులు**

షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 3 తమరితో మనవి చేయునది ఏమనగా రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్, మండలం సోలిపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5 వార్డు) శివారులో సర్వే నెంబర్ 01,102, ప్రభుత్వ,గ్రామకంఠ భూమిని కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్డు నిర్మాణాలు చేసినారు మరియు అక్రమ ఇంటి నిర్మాణాలు చేయుటకు ప్రయత్నిస్తున్నారు అంతేకాకుండా ఆక్రమించుకుంటున్నారు. అంతేకాకుండా సర్వేనెంబర్ 98,99,100,100/ఆ,101, గల భూమిలో కొందరు నూతనంగా వెంచర్ను ఏర్పాటు చేస్తున్నారు అయితే అట్టి వెంచర్ నిర్వాహకులు వెంచర్ చేయు భూమికి అనుకొని ఉన్న ప్రభుత్వ గ్రామ కంట భూమిని కొంత భాగం ఆక్రమించుకుంటున్నారు భాగంగా ప్రభుత్వానికి ఇచ్చే 10 శాతం భూమిని ప్రభుత్వ మరియు గ్రామకంఠం భూమిలో చూపించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వ మరియు గ్రామ కంఠభూమి ఎంత ఉన్నదో పూర్తిగా సర్వే చేసి వాటికి హద్దులు పాతలని తేది:-04/07/2024 నాడు ఫరఖ్ నగర్ మండల %వీ=ా%, సర్వేయర్ గారికి దరఖాస్తు చేయగా 04/12/2024 మండల సర్వేయర్ గారు మా గ్రామానికి వచ్చి ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమి సర్వేచేసి కొన్నిచోట్ల హద్దురాళ్లు పాతి కొన్నిచోట్ల సర్వే రాళ్లను పాతకుండా వెళ్లిపోయినారు మండల సర్వేయర్ గారు ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమిలను సర్వే చేసిన రిపోర్ట్స్ ఇంత వరకు ఇవ్వలేదు సర్వే నెంబర్ 102,లో మది గొని కుంట భూమిని కబ్జా చేసిన వ్యక్తుల నుండి ప్రభుత్వ సర్వేయర్ గారు 102, సర్వే నెంబర్ భూమిని సర్వే చేసి హద్దులు పాతినప్పటికీ పులిమామిడి శ్రీకాంత్ గౌడ్ పులిమామిడి సురేష్ గౌడ్ పులిమామిడి సదానందం గౌడ్ (మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, సోలిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు గౌడ్, ప్రస్తుతం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, సోలిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, సోలిపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుమార్ గౌడ్, అందరూ కలిసి దౌర్జన్యంగా మాదిగోని కుంట భూమిని ఆక్రమించారు వీరందరూ రాజకీయ పలుకుబడి మరియు శ్రీనివాస్ గౌడ్ ప్రస్తుత రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఉన్నందున సర్వే 01,102, లోని మాదిగని కుంట భూమి సర్వే చేయుటకు అన్ని విధాల ఆకంటము కల్పిస్తున్నారు అంతేకాకుండా సర్వేయర్ గారు సర్వే చేసిన మూడు నెలలు గడుసున్నప్పటికీ దానికి సంబంధించిన పంచనామా రిపోర్టు ఇప్పటివరకు ఇవ్వలేదు దీని వెనుక పై తెలిపిన వ్యక్తుల యొక్క రాజకీయ కుట్రలు మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఉన్న శ్రీనివాస్ గౌడ్ యొక్క హస్తం ఉందని స్పష్టంగా తెలుస్తున్నది అంతే కాకుండా తేది 24/01/2025 రోజున సర్వే నెంబర్ 102 మాదిగని కుంట భూమి అక్రమంగా దౌర్జన్యంగా పులిమామిడి శ్రీకాంత్ గౌడ్ పులిమామిడి సురేష్ గౌడ్ పులిమామిడి సదానంద గౌడ్ మరియు పులిమామిడి శివమ్మ గార్లు దున్నే ప్రయత్నం చేయగా మదిగోని కుంట భూమిని ఎందుకు దున్నుతున్నారు ఇది మాకు సంబంధించిన భూమి తతరాలుగా మా మాదిగ కులంలో ఎవరైనా మరణిస్తే ఈ భూమిలో పిండాలు పెట్టుట దినవార కార్యక్రమాలు చేసుకుంటామ మీరు ఈ భూమిని ఆక్రమిస్తే మేము కార్యక్రమాలు ఎక్కడ చేసుకోవాలి మాకు పట్టా భూములు కూడా లేవు దయచేసి మాదిగోని కుంట భూమిని వదిలిపెట్టి మీ పట్టా భూమిని మాత్రమే దున్నుకొండని మాదిగ కులానికి చెందిన వారందరమూ వెళ్లి విజ్ఞప్తి చేసిన మాపై దయతలచకుండా రాజకీయ డబ్బు ఉద్యోగం ప్రోబలంతో పై తెలిపిన వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు పరుశపదజాలంతో దూషిస్తూ మీ మాదిగోళ్ళు ఏం పీక్కుంటారో పీక్కోండి మేము ఇలాగే దున్నుకుంటాం అని కులం పేరుతో దూషించారు అందుకు మేము స్థానిక షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా



వారుకూడా అక్రమంగా మా భూమిలోకి చచ్చారని మపైకూడా పిర్యాదు చేసి అక్రమంగా కేసు బనాయించారు ఇంత జరుగుచున్న రెవెన్యూ అధికారులు మాత్రం దానికి సంబంధించిన సర్వే రిపోర్ట్ ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారు కనుక తమరు ఈ విషయంపై దక్షయమే స్పందించి సర్వేనెంబర్ 01,102, మాదిగొని కుంట ప్రభుత్వ గ్రామకంఠం భూములను రీసర్వే చేసి పూర్తి పంచనామా రిపోర్టును ఇచ్చే విధంగా తమరు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని వేడుకుంన్నారు ఈ కార్యక్రమంలో సింగపాగ జంగయ్య, సింగపాగ శివకుమార్, సింగపాగ నరసింహ, సింగపాగ శ్రీశైలం, సింగపాగ కుమార్, పాల్గొని వినతి పత్రం అందజేసినరు

# మిర్చి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలి...





**- క్వింటాకు 30.000/- రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి..**

**- బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు..**

**- నిరసనలకు పిలుపునిచ్చిన రావులపల్లి, మానే..**

భద్రాచలం మార్చి 3 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువ గా ఉండి ఆరుగాలం కష్టపడ్డ రైతుకి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలువిఫలమయ్యాయని క్వింటా మిర్చికి మద్దతు ధర కనీసం 30 వేలు ఇవ్వాలని రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపునిచ్చారు.

# జూలూరుపాడు మండల పరిధిలోని కోట మైసమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవ

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



జూలూరుపాడు (నిజం చెపుతాం న్యూస్) మార్చి:03: వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు పాపకొల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను భక్తి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ వార్షికోత్సవ వేడుకలలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జూలూరుపాడు నూతన ప్రెస్ క్లబ్ "సీనియర్స్ కమిటీ"





జూలూరుపాడు (నిజం చెపుతాం న్యూస్) మార్చి,03: వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ని ఆయన స్వగృహంలో జూలూరుపాడు మండల సీనియర్ ప్రెస్ క్లబ్ కమిటీ మర్యాదపూర్వకంగా కలుసుకుని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారుఎమ్మెల్యే రాందాస్ నాయక్ జర్నలిస్టుల సమస్యల వినతి పత్రాన్ని పరిశీలించి జర్నలిస్టుల సమస్యలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన సీనియర్స్ ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ జానీ, ఉపాధ్యక్షులు పుల్లారావు, కార్యదర్శి సిహెచ్ నరసింహారావు,సంయుక్త కార్యదర్శి కాళ్లూరి ప్రవీణ్ కుమార్,కోశాధికారి ఎస్కే బుడెన్ పాషా,సహాయ కార్యదర్శి ఉసికెల రమేష్, గౌరవ అధ్యక్షులు సబ్బతి శివమూర్తి,గౌరవ సలహాదారులు కొలిపాక చంద్రశేఖర్,కాశీమళ్ల సురేష్, సభ్యులు గోగులు వెంకటేశ్వర్లు,అన్నవరపు జస్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్లోల్ల శ్రీరామ్ యాదవ్ నియామకం...

శేరిలింగంపల్లి, మార్చ్ 03 ( నిజం చెపుతాం ): - భారత జాతీయ కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్లోల్ల శ్రీరామ్ యాదవ్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు యాడవల్లి వెంకటస్వామి తెలిపారు. రైతు కుటుంబంలో జన్మించిన పట్లోల్ల శ్రీరామ్ యాదవ్ మారుమూల తంప్లూర్ గ్రామం నుండి దేశంలోనే అత్యుత్తమమైన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ వరకు తన విద్యా ప్రస్థానం కొనసాగించానని పరిశోధనలో తన ప్రతిభ చూపిస్తూనే విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తూ హెచ్ సి యూ లో ఎన్ ఎస్ యూ ఐ నీ క్రియాశీలకంగా మలిచానని తెలిపారు. ఇది తనకు వచ్చిన గొప్ప అవకాశం అని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను అనుసరిస్తానని, అందరికీ విద్య, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ ఎన్ ఎస్ యూ ఐ ని రాష్ట్రంలో విద్యార్థులందరికీ చేరువయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు. డిగ్రీలో నిజాం కాలేజీలో విద్యార్థుల సమస్యలపై కృషి చేశారు. 2017లో, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ మొదటి సంవత్సరంలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో స్కూల్ బోర్డ్ మెంబర్‌గా భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు. తెలంగాణ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పట్లోల్ల శ్రీరామ్ యాదవ్ విద్యార్థుల సమస్యలపై పోరాడటానికి, సరైన విధానాలను తీసుకురావడానికి, మరియు విద్యా వ్యవస్థలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని



అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న అనవసరమైన మార్పులను, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. తన నియామకంపై ఎన్ ఎస్ యూ ఐ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాడవల్లి వెంకటస్వామి, జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, జాతీయ ఇన్‌చార్జ్ కన్హయ్యా కుమార్, జాతీయ కార్యదర్శి అండ్ తెలంగాణ ఇన్‌చార్జ్ లు ప్రతీక్ సింగ్, జాతీయ కార్యదర్శి తెలంగాణ ఇన్‌చార్జ్ ఫహద్, హెచ్ సి యూ యూనిట్, కుటుంబ సభ్యులకు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడండి...

**- జనజీవన స్రవంతిలో కలవండి..**

**- 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగుబాటు.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

చర్ల మార్చి 3 (నిజం చెపుతాం) కాలం చెల్లిన సిద్ధాంతాలని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపుమేరకు నిషేధిత సిపిఐ మావోయిస్టు 14 మంది దళ సభ్యులు సోమవారం ఎస్పీ ముందు లొంగిపోయారు వీరిలో ముగ్గురు మహిళలు 11 మంది పురుషులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమ కొరకు చేస్తున్న కార్యక్రమాలు ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలను గురించి తెలుసుకొని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయంతో 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు తెలిపారు మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డు ఉంటూ ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విషయాలను గ్రహించి మడవి బీమా సోడి ఉంగ మడవి అదమ కుంజ కోసా కోవాసి నందా మడవి బీమా మడవి మాసా కుంజం లక్మ వెట్టి లక్కీ. మడ్డవి చుక్కయ్య వెట్టి కోసా మడవి బీమా సోడి రాధిక కుహ్రామి కాజల్. వీరంతా బీజాపూర్ జిల్లాకు చెందిన వారిని తెలిపారు ప్రశాంత జీవితాన్ని గడపటానికి వీరు లొంగిపోయారని లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు ప్రభుత్వ నుంచి అందవలసిన సహాయ సహకారాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం అందించేందుకు కృషి చేస్తుందని



అన్నారు ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి పరితో జ్ పంకజ్. ఏ ఎస్పి.విక్రాంత్ కుమార్ సింగ్ చర్ల సీఐ రాజు వర్మ ఎస్సై కేశవులు. పోలీసు అధికారులు సిబ్బంది ఉన్నారు

# త్రాసుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ భార్గవ్..

భద్రాచలం మార్చ్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత నాలుగు రోజులుగా పినపాక మండలం ఉప్పాక ప్రాథమికోన్నత పాఠశాల దగ్గరలో గల పురాతన బావిలో పడి ఉన్న గోధుమ త్రాసు పామును, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన స్నేక్యాచార్ భార్గవ్ పట్టుకున్నారు. సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణరావు సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన సమాచారం మేరకు, పినపాక మండల పంచాయతీ అధికారులు ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని స్నేక్ క్యాచర్ భార్గవ్ సహాయంతో పామును బయటకు తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. భార్గవ్ మాట్లాడుతూ.. అంతరించిపోయే ప్రాణుల జాబితాలో గోధుమ త్రాసు సైతం ఉందని, వన్యప్రాణులకు ఎటువంటి హాని కలిగించొద్దని, ఇక్కడ ఏ ఇబ్బంది కలిగిన తనకు సమాచారం అందిస్తే తప్పకుండా వచ్చి సహాయం అందిస్తానని భార్గవ్ తెలిపారు.



కార్యక్రమంలో పినపాక ఎంపీఓ కే.వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




జగిత్యాల, మార్చి 3 (నిజం చెపుతాం). సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్ ,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్పాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్ లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ,సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే






సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి మార్చ్ 03 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ నందు ఘనంగా సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.విద్యార్థులు సైన్స్ సంబంధించి పరికరాలను తిలకించి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డి ఓం ప్రకాష్. ప్రిన్సిపల్ ప్రవళిక. వైస్ ప్రిన్సిపాల్ అనురాధ. ఉపాధ్యాయులు స్వప్న, మమత, సుధారాణి, లక్ష్మి, కీర్తన, నవిత, మెహరీన్, మోజెస్ విద్యార్థిని విద్యార్థులు పోషకులు. పాల్గొన్నారు.

# చిలుకా నగర్ ఎస్ సి మాదిగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా విబి నరసింహ ఎన్నిక



.మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 3 ( నిజం న్యూస్)చిలుక నగర్ ఎస్సీ మాదిగ సంక్షేమ సేవా సంఘం కు ఎన్నికల నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తారు. 2025-2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంగం అధ్యక్షులుగా వి. బి. నరసింహ, గౌరవ అధ్యక్షులుగా శామీర్ పేట్ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రామచందర్, జోగు రామ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అంతకల్లా అశోక్, సంయుక్త కార్యదర్శి గండి నర్సింగరావు, జోగు సుదర్శన్ కోశాధికారిగా పల్లాటి రమేష్, ఉపకోశాధికారిగా సుక్క హరిబాబు, సలహాదారులుగా బొల్లం లక్ష్మణ్, రామ్ చర్ల బలరాం, మారపాక నాగయ్య లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా భీ విద్యాసాగర్ గండి కృష్ణ పి నాగార్జున సభ్యతి సతీష్లు వ్యవహరించగా ఎన్నికల కమిషనర్ గా చుక్కా పరశురాం లు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వి బి నరసింహ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని, సంఘ సభ్యులందరినీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానన్నారు. సంఘంలోని సభ్యులకు ఏ ఆపద వచ్చిన ముందుండి సహకరించి పరిష్కరిస్తానన్నారు. సంఘంలోని సభ్యుల సూచనలు సలహాలు తీసుకొని అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

# కాంగ్రెస్ బ్రాండ్ 'పొదెం'కు ఎం.ఎల్.సి ఇవ్వాల్సిందే

**- పొదెం'తోనే పార్టీకి శ్రీరామరక్ష**
**- కాంగ్రెస్ కంచుకోట 'పొదెం'**
**- పార్టీ అధిష్టానం ఆలోచించి నిర్ణయించాలి**
**- చింతిరాల రవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు**

భద్రాచలం మార్చి 3( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కష్టకాలంలో కాంగ్రెస్ కు ప్రాణం పోసి, తెలంగాణలో కాంగ్రెస్ పునర్జీవానికి నాంది పలికి, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచి, అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటే ఎలా ఉండాలో...? చూపించిన రాజకీయ దురంధరులు, కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ, గిరిజన నేత భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య,కి తప్పకుండా ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని, తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో మనోధైర్యాన్ని కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ డిమాండ్ చేశారు.భద్రాచలంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని, పలుదపాలు ఎమ్మెల్యేగా చేసి, మచ్చలేని నేతగా, గిరిజన ప్రాంత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రగతికి 'పొదెం' చేసిన సేవలు మరువ లేనివన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వలవేసి, అనేకమందిని లాక్కొని పోయినా, పొదెంకు ఆ సమయంలో ఆఫర్ల మీద ఆఫర్లు ఇచ్చినా...? హోదాలు, నగలు, వజ్ర వైడూర్యాలు, కోట్లాది రూపాయల నగదును తృణప్రాయంగా తోసిపుచ్చి రాజకీయ విలువలేంటో సమాజానికి చాటిన ఆదర్శ నేత 'పొదెం' అన్నారు.గెలుపోటములతో సంబంధం లేకుండా, కార్యకర్తలను అంటిపెట్టుకొని, కాంగ్రెస్ తోనే నా జీవితం అంటూ ముందుకు సాగుతున్న...'పొదెం' లాంటి నికార్సైన కాంగ్రెస్ నేతను కాంగ్రెస్ అధిష్టానం తప్పకుండా గుర్తించాలని, ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని, కాంగ్రెస్ తీసుకునే ఈ చక్కని నిర్ణయం, అదే చక్కని సందేశంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, శీలం రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్



జిల్లా సెక్రటరీ చితిరాల సుధీర్,అసంబ్లీ ప్రెసిడెంట్ యడారి. ప్రదీప్, వాసిరెడ్డి.సాంబ శివరావు, కే. వరుణ్,శ్యామ్ రాంప్రసాద్, కొత్తగూడెం టీ.పి.సి.సి మెంబెర్ జె బి.శ్రీ, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లడి నర్సింహారవు,ఓబీసీ జిల్లా అధ్యక్షులు జె. రాజశేఖర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీఖాన్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మహానిద్దిన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పౌల్, సుజాత నగర్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్.(డి) తెలంగాణ రక్షణ సమితి పార్టీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి చేరికలు...

**- టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం మార్చి 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రముఖ వ్యక్తులు టిఆర్ఎస్ (డి )పార్టీలో చేరడం జరిగింది2001 నుండి కేసీఆర్ తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి అనుబంధము కలిగి వారితో పని చేసిన అపార రాజకీయ అనుభవం కలిగిన ప్రముఖ వ్యక్తులు టిఆర్ఎస్( డి )పార్టీలో చేరడం సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.కరీంనగర్ నుండి టిఆర్ఎస్ (డి) ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో టిఆర్ఎస్( డి) పార్టీ ఉమ్మడి కరీంనగర్.జిల్లాలోనిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తుందని, ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుందని, ప్రతిపక్షాల నిర్లక్ష్య ధోరణిని కూడా ఎత్తు చూపుతుందని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా టిఆర్ఎస్( డి) పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పార్టీలో చేరిన వ్యక్తులకు ప్రముఖ స్థానం కల్పిస్తామని, తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టిఆర్ఎస్ (డి)రాష్ట్ర పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుటిఆర్ఎస్ (డి) పార్టీలో చేరిన వారిలో తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా నియమించబడిన్నారుడాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ని టిఆర్ఎస్( డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మరియు ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించబడినారుఈదునూరి నర్సింగ్ టిఆర్ఎస్ (డి )రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మరియు విద్యార్థి విభాగం జిల్లా ఇన్చార్జిగా నియమించబడినారుకనుకుంట్ల రమేష్ టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమించబడినారుమామిడిపల్లి శ్రీను టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించబడినారు.



# హత్యకేసును ఛేదించిన పోలీసులు...

**- నిందితుడు వినోద్ సింగ్ అరెస్ట్**
**- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**
**- సిఐ సతీష్ కుమార్ ఎస్సై లు మేడే ప్రసాద్ రంజిత్ ట్రైనీ ఎస్సై మనీషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో దుర్గా కంపెనీ లో పనిచేసే యువకుడి హత్య కేసు మిస్టరీ ను పోలీసులు చేదించి నిందితుడిని అరెస్టు చేశారు.ఈ మేరకు మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజిత కుమార్ ,నిందితుడి వివరాలు వెల్లడించారు.ఫిబ్రవరి 27 న రాత్రి మణుగూరు దుర్గా ఓసి కంపెనీ లో మెకానిక్ హెల్పర్ గా పనిచేయుచున్న మధ్యప్రదేశ్ కు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంపు సమీపంలో హత్యకు గురి అయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై 28.2.2025 దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్. దర్యాప్తులో భాగంగా మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు.







దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లతో క్యాంపు చుట్టుపక్కల అనుమానితుల ఆధారాల కోసం వెతకడం జరిగింది. ఎస్సై ప్రసాద్, ఎస్సై రంజిత్, ట్రైని ఎస్సై మనీషా లతో మూడు బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల బెల్ట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలలో అనుమానితుల గురించి వెతకడం జరిగింది.ఈ క్రమంలో మార్చి 2 న ఈ కేసులో అనుమానితులు గా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరమ్ వినోద్ సింగ్(19) మహదివ్య గ్రామం, గోగాంబ మండలం, గుజరాత్ (పంచ మహా జిల్లా) గుజరాత్ (రాష్ట్రం) తగిన ఆధారాలతో విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది.వివరాల్లోకి వెళితే తేది 27.02.25 రాత్రి 7 గంటలకు నేరస్థుడు మరియు మృతుడు తమ డ్యూటీ ముగించుకొని మణుగూరు పూల మార్కెట్ ఏరియాలో బెల్ట్ షాపులో మద్యం మరియు ఫ్రైడ్ రైస్ తీసుకొని క్యాంపు దగ్గరలో గల కాలువలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగి కోపోద్రిక్తుడైన వినోద్ సింహ మద్యం మత్తులో ముని ప్రసాద్ తలపై బలంగా కొట్టడం వలన ముని ప్రసాద్ అక్కడికక్కడే చనిపోయాడు.ఇట్టి కేసును చేదించిన ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్, రంజిత్ మరియు ట్రైనీ ఎస్ఐ మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డీఎస్పీ అభినందించడం జరిగింది.

# సీతారాం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గోదావరి పై ఉన్న ఆనకట్టు మరియు బీజీ కొత్తూరు పంప్ హౌస్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యాఖ్యానించారు రైల్వే, నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజ్యసభ, లోక్సభ సభ్యులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా విడుదల చేసిన నీరు సాయంత్రం నాటికి వైరా రిజర్వాయర్ను చేరుకుంటుందని మంత్రి తెలిపారు ముఖ్యంగా, పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం,మణుగూరు, పినపాక, బూర్గంపాడు మండలాలకు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖరీఫ్ సీజన్ నాటికి





సాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు తదనంతరం, బాహుబలి మోటార్ ద్వారా విడుదల అవుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించిన తుమ్మల నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ పనితీరును సమీక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక , అశ్వాపురం, మణుగూరు,బూర్గంపాడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య పిరినకి నవీన్ దుర్గంపూడి కృష్ణారెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు,సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ, డి ఇ ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 3 ( నిజం చెబుతాం )చర్లపల్లి డివిజన్ పరిధిలోని %ఎ% యన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యవర్గం అధ్యక్షుడు సిహెచ్ . వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కనకరాజ్ గౌడ్, కోశాధికారి డి . రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీస్ హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్,ఆర్గనైసింగ్ సెక్రటరీ లు రాజేందర్ రెడ్డి, బాలరెడ్డి, నగేష్,రాజశేఖర్ రెడ్డి, అడ్వైసర్ లు తిరుపతయ్య గుప్తా, సూర్య భగవాన్, లక్మన చారి,లక్ష్మణ్ సింగ్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## నూతి శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 (నిజం చెబుతాం)పిసిసి ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు బీసీ కార్పొరేషన్ చైర్మన్. నూతి శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపిన ఓబిసి రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, ఏరువా అశోక్, ప్రసాద్,

## ఆందోళన అర్ధవంతమే

దక్షిణాది రాష్ట్రాలు రానున్న నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియలో నష్టపోవచ్చుననే భయం అర్థరహితం కాదు. సహేతుకమే. అలా ఎవరూ భయపడనక్కర లేదంటూ, పార్లమెంటులో ఈ రాష్ట్రాలు ఏమాత్రం సీట్లు కోల్పోవడం జరగదంటూ నిన్న తమిళనాడులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆయన, ప్రభుత్వం ఈ పద్ధతిలో, ఇలా చేయొచ్చు అని చూచాయగానైనా చెప్తే తప్ప ఈ ఆందోళన సమసిపోదు. దానికి ముఖ్య కారణం ఇప్పుడు అమలులో ఉన్న ఏ విధానం తీసుకున్నా, ఫలితాలు వ్యతిరేకంగానే వస్తాయి. నూతనంగా, సృజనాత్మకంగా ఆలోచించాలి. వాస్తవానికి పదేళ్లకోసారి జరిగే ప్రతీ జనాభా లెక్కల తర్వాత పార్లమెంటు స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలి. కానీ మూడుసార్లు మాత్రమే జరిగాయి. కారణం జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచినప్పుడు, జనాభా నియంత్రణ చక్కగా అమలుపరిచిన రాష్ట్రాలు నష్టపోతున్నాయి. అలా జరగరాదని 1971 జనాభా లెక్కల ప్రకారమే సంఖ్య నిర్ధారించి, మరి 2026 వరకూ పెంచకుండా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా ఫ్రీజ్ చెయ్యడం జరిగింది. 2026 తర్వాత వచ్చే జనాభా లెక్కల ప్రాతిపదికన కొత్తగా డీలిమిటేషన్ జరగాల్సి ఉంది. అది 2031 సెన్సెస్‌కి వర్తించాల్సింది. కానీ 2021లో కరోనా కారణంగా వాయిదా పడిన లెక్కలు 2026కి అందుబాటులోకి వస్తాయి కనుక అవే తాజా ప్రాతిపదిక అవుతాయి. పార్లమెంటు ద్వారా ఏర్పడబోయే డీలిమిటేషన్ కమిషన్ వాటినే గమనంలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ సమస్య ఏమిటంటే జనాభా ట్రెండ్ పరికిస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా విపరీతంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ పెరిగింది. పార్లమెంటు సీట్లను అలాగే ఉంచి, 543 గానే ఉంచి, నియోజక వర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం మారిస్తే తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కేరళ చెరో ఎనిమిదేసి సీట్ల చొప్పున కోల్పోతాయి. అలా కాకుండా ఇంత జనాభా ఒక నియోజక వర్గం అంటూ మొత్తం సీట్లను 840కి పైగా పెంచాల్సి వస్తే, దక్షిణాది రాష్ట్రాలకు పది చొప్పున పెరిగితే, ఉత్తర ప్రదేశ్‌కు ఏకంగా 65 పెరుగుతాయి. ఏ రకంగా చూసినా నష్టమే కనబడుతుంది. కాబట్టి కేంద్రం, పార్లమెంటు ఈ అసమానతలు లేకుండా మార్గాంతరం చూడాలి. వీలైతే సీట్ల పెంపుదలపై ఫ్రీజింగ్ కొనసాగించి, రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచుకోవాలి. అప్పుడు కూడా రాజ్యసభకు రాష్ట్రాల ప్రాతినిధ్యంలో అసమానతలు ఏర్పడకుండా చూడాలి. సామాజిక న్యాయం, ప్రాంతాల ప్రాతినిధ్యం సరిగ్గా ఉన్నపుడే ప్రజాస్వామ్యానికి అందం. బలం.

# జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**







జగిత్యాల, మార్చి 3 (నిజం చెపుతాం). సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్ ,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్పాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్ లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ,సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాన్నీ ప్రారంభించిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్ప ల్ మార్చ్ 3 ( నిజం చెబుతాం హబ్సీగూడ డివిజన్ కార్పొరేటర్ కత్తిని చేతన హరీష్ ప్రత్యేక చదువుతో డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 8 లో గల గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్ లో సీస్సార్ ఫండ్స్ తో నూతన గ్రంధాలయాన్ని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి ప్రారంభించడం జరిగింది. వెరిక్స్ అన్నలాటిక్స్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో సుమారు రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, రాసేవారికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఒకరికి మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు దోహదపడుతుందని కార్పొరేటర్ తెలిపారు, ఈటల రాజేందర్ మాట్లాడుతూ సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకొలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానం అన్నారు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లో లీడర్స్ స్కూల్ ఏర్పాటు చేసి అలాగే అక్కడ ప్రవేట్ వ్యక్తులు కూడా వుంటున్నారు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ ఈటల రాజేందర్ ముందు తెలుపగా ఎంపీ ఈటల రాజేందర్ వారిని వెంటనే కాళీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి వెరిక్స్ అనలాటిక్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ సంద్రీ, సూర్య ప్రకాష్, బిజెపి నాయకులు సంజయ్ పటేల్ నేలకొండ సుమన్ రావు ప్రధాన కార్యదర్శి చెన్నూర్ ఎల్లాచారి చింత గింజ ప్రవీణ్ బండి పద్మ జిల్లెల్ల రవీందర్ రెడ్డి గడ్డం సాయికిరణ్ బొమ్మ బొమ్మ గౌలి రఘుపతి గౌడ్ బానోతు పడాతీయ నాయక్, కణావత్ రాజు నాయక్ రమేష్ నాయక్ అల్మాపురి సురేష్ కట్ట భాస్కర్ జిల్లా శ్రీనివాస్ హరిబాబు పెంటవల్లి వెంకన్న పీసరి శంకర్ పారుపల్లి హనుమంతరావు ఆవుల సుధాకర్ సుదర్శన్ రెడ్డి వెంకట సాయి సాధినేని గీత కొండేరు స్రవంతి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సాయంపై దాగుడు మూతలు..

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు.ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది.లోతైన కారణాలివేయు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్ర వహించిందిఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆంద్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది.కమ్యూనిస్టులపై రెండు సార్లు కుట్ర!1957–59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. ''మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి.అదే విధంగా 1973–75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మొయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది.రెండు పార్టీలకూ ఆమోదమే!కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది.ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు.ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది.ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023–24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాలలో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి. ఇదిలా వుంటే బిజెపి ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బిజెపి బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి. మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికిగాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి.యు.ఎస్.ఎయిడ్ నిధుల పూర్తి వివరాలు, ఆ ప్రాజెక్టుల స్వభావం, భారతదేశ అంతర్గత వ్యవహారాలలో దాని చొరబాటు తప్పక బయటికి తేవాలి. తన వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం ప్రభుత్వ విధానాలను అమెరికా ఏ విధంగా ప్రభావితం చేసిందో తెలుసుకోవలసిన హక్కు భారతీయులకు ఉంది. అంతకన్నా ముఖ్యంగా యు.ఎస్.ఎయిడ్ ద్వారా అమెరికా రాజకీయ ప్రభావం ఏ మేరకు నడించిందో తెలుసుకోవలసిన హక్కు మనకుంది. దేశ సమైక్యత, సార్వభౌమత్వాల పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం తన స్వచ్ఛతను నిరూపించుకోవడం అవసరం.శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచం దూసుకుపోతున్నది. అందులో భాగమే టీవి చానళ్లు, పత్రికలూ. ఎప్పటికపుడు వార్తలు అందించేదానికి, ప్రజలను చైతన్యం చేసేందుకు పత్రికలూ రేడియోలు, టీవి చానళ్లు ఏర్పడ్డాయి. అయితే ఆ బాధ్యతను మరిచి ప్రజలను మూరు?లుగాను, మూఢనమ్మకాలలో మునిగిపోయే విధంగాను పనిచేసేవి పెరిగాయి. టీవి, రేడియో, చానళ్లు పెడితే చాలు. శుక్లాం భరధరాలు, సుప్రభాత శృంగారాలు, జాతకాలు, వాస్తూ సంఖ్యాశాస్త్రాలు, భక్తి. ఇవి తప్ప వేరేవేవీ లేనట్లుగా ప్రసారం చేస్తున్నాయి. దొంగబాబాలు, బాబాల ప్రవచనాలు ప్రసారం చేయటంలో ముందుంటున్నాయి. పేరు మార్చుకుంటే జీవితాలు బాగుపడతాయంటూ కొంతమంది, మేమిచ్చిన రుద్రాక్షలు ధరిస్తే కోటీశ్వరులౌతారని, రంగురాళ్లకు మహత్యముందని వేళ్ళకు రంగురాళ్లు ధరించమనీ%శా%శాస్త్రీయ జ్ఞానం ద్వారా కనుగొన్న ప్రసార సాధనాలు ప్రజలను అజ్ఞానంలో ముంచుతున్నాయి. అంతేకాదు. వందడుగులైనా, రెండొందల అడుగులైనా విగ్రహాలను మనిషి తయారు చెయ్యాల్సిందే. వాటికి ఏదో మహిమలున్నట్లు పూజారివర్గం ప్రచారం. ఎటుపోతున్నాం మనం? కొన్ని టీవి ఛానళ్ళ వారు ఇంకొంచం ముందుకుపొయ్యి వారే భక్తి పెంచేందుకు 'భక్తి' చానళ్లను మొదలు పెడుతున్నారు. శాస్త్రీయ ఆలోచనను చంపేందుకు కంకణం కట్టుకున్నారా ఏంటి? అందుకే వీటికి అనుమతులు ఇవ్వకూడదు. సైన్సును పెంచేవాటికే అనుమతులు ఇవ్వాలి. డబ్బుందికదాని ప్రజలను చైతన్యరహితులుగా చెయ్యకూడదు. ప్రభుత్వం కూడా అలోచించాలి. రాజ్యంగం అర్టికల్ 51ఎ (హెచ్)లో రాసుకున్న సూత్రాలను అమలుపరచేవిధంగా ఉండాలి. కనుక భక్తి చానళ్లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదు.